పథకాలు, ప్రాజెక్టుల అమలు పురోగతిపై సమీక్ష

- సమగ్ర సమాచారం అందించిన కలెక్టర్‌కు ప్రశంసలు
- ఇరవై సూత్రాల కార్యక్రమాల అమలు చైర్మన్ లంకా దినకర్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఇరవై సూత్రాల కార్యక్రమాల అమలు చైర్మన్ లంకా దినకర్ జిల్లాలో 'కేంద్ర ప్రాయోజిత పథకాలు, ప్రాజెక్టుల అమలు పురోగతి, మౌలిక సదుపాయాలకు సంబందించిన అంశాల పైన జిల్లా కలెక్టర్ డా. చెరుకూరి శ్రీధర్ సమన్వయంతో సమీక్ష" చేశారు. జమ్మలమడుగు, మైదుకూరు, -4లో

విశాలాంధ్ర

వైయస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

బుధవారం 19, ఫిబ్రవరి 2025 8 పేజీలు

కాంట్రాక్టర్ల కడుపు నింపేందుకే

గోదావరి - బెనకచర్ల ఎత్తిపోతల పథకం

- నీటిపారుదల ప్రాజెక్టులకు నిధుల కేటాయింపులో రాయలసీమలో విస్మరిస్తే ఉద్యమం తప్పదు
- కార్యాచరణకు వేదిక కానున్న ప్రాజెక్టుల ప్రాంతీయ సదస్సు

-వార్త మెయిన్‌లో

: ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.ఈశ్వరయ్య

సూపర్‌సిక్స్ సూపర్‌ప్లాప్

థాలీ బచావోలో కాంగ్రెస్ నేతల వెల్లడి

వార్త-8లో

ఎపిఎండిసికి నష్టం వచ్చే టెండర్లు రద్దు చేయాలి

సీపీఐ అన్నమయ్యజిల్లా కార్యదర్శి పి.ఎల్.నరసింహులు

వార్త-4లో

రెవెన్యూ అధికారులపై...

కలెక్టర్ ఆగ్రహం

- ఐదుగురికి షోకాజ్ నోటీసులకు ఆదేశం
- అధికారుల తీరు మారకపోతే వేటు తప్పదు
- పిజిఆర్ఎస్ సమస్యలపై నిర్లక్ష్యం వద్దు
- భూవివాదాలను నాణ్యతగా పరిష్కరించాలి
- ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించాలి

కలెక్టర్ శ్రీదర్ చామకూరి

విశాలాంధ్ర- సుండుపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రెవిన్యూ సదస్సులను నిర్వహిస్తున్నారని తద్వారా ప్రభుత్వానికి మంచి పేరు రావాలే తప్ప రైతులు కార్యాలయం చుట్టూ అర్జీలతో భూ సమస్యలతో తిరగకూడదని, సుండుపల్లి మండల రెవెన్యూ శాఖ అధికారులు తీరు మార్చుకోకపోతే సస్పెన్షన్ తప్పదని అన్నమయ్య జిల్లా సర్వోన్నత అధికారి శ్రీధర్ చామకూరి రెవెన్యూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.గత 60 రోజులుగా రైతుల రీ సర్వేలో వచ్చిన అర్జీలను ఎందుకు పరిష్కరించ లేదని రెవెన్యూ అధికారులను ప్రశ్నించారు. గ్రామ పంచాయతీలలోని రైతులకు చరవాణి ద్వారా సమాచారం తెలియజేసి వారి సమస్యను అడిగి తెలుసుకొని పరిష్కరించాలన్నారు.విధులు నిర్వహణ సక్రమంగా లేనందునే తిమ్మసముద్రం విలేజ్ రెవిన్యూ అధికారి చిట్టిబాబు, ముడుంపాడు విలేజ్ రెవిన్యూ అధికారి హరీష్, జి.రెడ్డివారిపల్లి విలేజ్ రెవెన్యూ -2లో

ఆక్రమిస్తాం....

ఆడిగేవారేవరు?

ఆక్రమణ చెరలో నరసన్న కుంట

చోద్యం చూస్తున్న యంత్రాంగం

విశాలాంధ్ర-గాలివీడు:

ఆక్రమణలకు కాదేదీ అనర్హం అంటూ ఎంచక్కా కొందరు చెరువు స్థలాన్ని అక్రమించేశారు.కోట్లు విలువజేసే స్థలంలో పంటపొలాలకు వెళ్లేందుకు రహదారిని ఏర్పాటు చేసుకున్నారు.చర్యలు తీసుకోవాల్సిన యంత్రాంగం మీనమేషాలు లెక్కిస్తున్నారు. వివరాల్లోకి వెళితే మండలకేంద్రంలోని పశువుల సంతకు ఎదురుగా ఉన్న నరసన్న కుంట చెరువు సర్వే నంబర్ 1127(1) లోని స్థలాన్ని ఆక్రమించి దాదాపు 15 అడుగుల విస్తీర్ణంతో వంద మీటర్ల వరకూ మట్టి రోడ్డును ఏర్పాటు చేశారు.నరసన్న కుంట చెరువు టౌన్ పరిధిలో కదిరి-రాయచోటి ప్రధాన రహదారి ప్రక్కనే ఉండటంతో అక్కడ మూర లక్షల్లో ధర పలుకుతోంది.దీంతో పెద్దల కళ్ళు చెరువుపై పడ్డాయి.ఇంకేముంది అనుకున్నదే తడువుగా రహదారి వెంబడి కొంత పట్టా భూమిని ఆసరాగా చేసుకుని చెరువు స్థలంలో ముందుగా తమ పంట పొలాలకు దారి ఏర్పాటు చేసుకున్నారు. తదనంతరం పంటపొలాల విలువ పెంచుకుని ప్లాట్లుగా మలచి కోట్లు గడించాలన్న దురుద్దేశంతో ఇలా చెరువును -2లో



భూ కబ్జాలను

అరికట్టండి

కడప ఆర్డీఓను ఆదేశించిన జాయింట్ కలెక్టర్ అధితి సింగ్

విశాలాంధ్ర-సిద్దవటం :

సిద్దవటం మండలంలోని ఉప్పరపల్లి, మాధవరం-1 గ్రామ పంచాయతీలలో జరుగుతున్న భూ కబ్జాలను అరికట్టాలని కడప ఆర్డీఓ జాన్ ఇర్విన్ ను జాయింట్ కలెక్టర్ అధితి సింగ్ ఆదేశించారు. మండలకేంద్రమైన సిద్దవటం తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం రెవిన్యూ సదస్సులపై జాయింట్ కలెక్టర్ సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం నుంచి శుక్రవారం వరకు జిల్లాలోని రెండు మండలాలు తనిఖీ చేసి సిబ్బంది పనితీరు పర్యవేక్షస్తున్నామన్నారు. అందులో భాగంగా సిద్దవటం తహసీల్దార్ కార్యాలయంలో రెవిన్యూ సదస్సులు, పీజీఆర్ఎస్, రీసర్వే, గ్రీవెన్స్ పరిష్కారం, సిబ్బంది పనితీరు పర్యవేక్షించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కడప ఆర్డీఓ జాన్ ఇర్విన్, సిద్దవటం ఇంచార్జి తహసీల్దార్ మాధవి లత, ఆర్ఐ ప్రసాద్, వీఆర్వో లు, సర్వేయర్లు పాల్గొన్నారు.

కార్యకర్తను పరామర్శించిన శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర – కడప : రామాపురం మండలం నల్లగుట్ట పల్లె కొత్తపల్లె కు చెందిన వైఎస్ఆర్ సిపి కార్యకర్త సూరం ధృవ కుమార్ రెడ్డి ఇటీవల ప్రమాదానికి గురై కాలు విరగడంతో శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు తెలుసుకొని మంగళవారం కొత్తపల్లె లో ధృవ కుమార్ రెడ్డిని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి కలిసి పరామర్శించారు.ఆరోగ్య పరిస్థితులనడిగి తెలుసుకున్నారు. కొత్తపల్లె కు చెందిన అవటాల రమాదేవి మోకాలి మార్పిడి చేయించుకొని విశ్రాంతి అమెను శ్రీకాంత్ రెడ్డి పరామర్శించి ఆరోగ్య పరిస్థితులనడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి సూరం వెంకట సుబ్బారెడ్డి ,మాజీ ఎంపిటీసీ శివ శంకర్, మునిరెడ్డి, రాఘవ రెడ్డి, జనార్దన్ రెడ్డి,సూర్య చంద్రా రెడ్డి,నరసింహా రెడ్డి,నరేంద్రా రెడ్డి, రెడ్డయ్య, కృష్ణయ్య,సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

22న ఉయ్యాలవాడ వర్ధంతి సభ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాయలసీమ తొలి స్వాతంత్ర్య యోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 178వ వర్ధంతి సభ ఈనెల 22వ తేదీ ఉదయం 10.00 గంటలకు కడప ప్రెస్‌క్లబ్‌లో నిర్వహి స్తున్నామని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి ఎన్.రవిశంకర్‌రెడ్డి, రెడ్డి సేవా సమితి జిల్లాప్రచార కార్యదర్శి పద్మప్రియ చంద్రారెడ్డి, ఏపీ రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షులు లింగంరెన్నె విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు. రేనాటి సూర్యచంద్రుల విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమర్‌నాథరెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి, కడప మున్సిపల్ మాజీ చైర్మన్ ఎస్.హరీంద్రనాథ్, రూపనగుడి గ్రామానికి చెందిన ఉయ్యాలవాడ వారసులు కర్నాటి ప్రభాకర్‌రెడ్డి, నంద్యాలకు చెందిన సీనియర్ పాత్రికేయులు ప్రభాకర్‌రెడ్డి పాల్గొంటారని వివరించారు. వీరి విగ్రహాలు కడప నగరంలో ఏర్పాటయ్యే వరకు విశ్రమించబోమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సీపీ నాయకులు ప్రసాద్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ తీగలు తగిలి టిప్పర్ దగ్ధం

విశాలాంధ్ర–యర్రగుంట్ల : మండల పరిధిలోని చిన్నదండ్లూరు గ్రామ సమీపంలో మంగళవారం ప్రమాదవశాత్తు టిప్పర్ వాహనానికి విద్యుత్ తీగలు తగలడంతో సదరు టిప్పర్ దగ్ధమైంది. డ్రైవర్ టిప్పర్ ట్రాలీని పైకెత్తడంతో విద్యుత్ తీగలు తగిలి ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు సమాచారం. ప్రమాద ఘటనలో టిప్పర్ డ్రైవర్ తీవ్ర గాయాలపాలు కావడంతో చికిత్స నిమిత్తం ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న అగ్ని మాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. విద్యుత్ అధికారి కిరణ్‌కుమార్‌తో పాటు పోలీసులు సంఘటనకు దారి తీసిన పరిస్థితులపై ఆరా తీశారు.

... అడిగేవారెవరు?

(మొదటి పేజీ తరువాయి) చెరబట్టారని స్థానికులు ఆరోపిస్తున్నారు. చెరువు కట్ట క్రింద వ్యవసాయ భూములకు నీరందించేందుకు ఏర్పాటు చేసిన చెరువును కొందరు వ్యక్తులు తమ స్వలాభం నామరూపాలు లేకుండా చేస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మొత్తం చెరువు విస్తీర్ణం 8.46 యకరాలు కాగా, అందులో చాలావరకు సరిహద్దుల్లో ఉన్నవారు అక్రమించుకోవడానికి ప్రయత్నం చేస్తున్నట్లుగా పలువురు ఆరోపిస్తున్నారు.దీనిపై గాలివీడు-1 వీఆర్వోను వివరణ కోరగా చెరువులో రహదారి పనులు ఆపాల్సింది గా ఆక్రమణదారులకు సూచించినట్లుగా తెలిపారు. ఇప్ప టికైనా రెవెన్యూ అధికారులు స్పందించి ప్రభుత్వ భూములు, చెరువులు అక్రమించకుండా తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

జర్నలిస్టుల అభివృద్ధికి కృషి

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేలు నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల్లో పని చేస్తున్న జర్నలిస్టుల సంక్షేమ అభివృద్ధికి నావంతుగా కృషి చేస్తున్నట్లు తెలుగు దేశం పార్టీ బద్వేలు నియోజకవర్గ సమన్వయ కర్త రితీష్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారంబద్వేలు తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో తెలుగుదేశం పార్టీ నేతల ఆధ్వర్యంలో పోరుమామిళ్ల, కాశినాయన, కలసపాడు, బి.కోడూరు మండలాలకు చెందిన పాత్రికేయులు రితీష్ రెడ్డిని కలిశారు. ఈసంద ర్భంగా వారు పది సంవత్స రాలుగా ఇంటి స్థలాల కోసం ధర కాస్తులు చేసుకుంటున్నామని, ఏఒక్కరు మాకు స్థలాలు ఇవ్వలేదని తమరు మా విన్నపాన్ని మన్నిం చి ఇంటి స్థలాలు ఇవ్వాలని వినతి పత్రం అందించారు. అందుకు రితీష్ రెడ్డి సానుకూలంగా స్పందించిజర్నలిస్టుల నిత్యం ప్రజా సమస్యలపై జీత భత్యాలు లేక పోరాటం చేస్తూ అగమ్యగోచరంగా జీవనం సాగిస్తున్న విషయాన్ని నా పాదయాత్రలో గుర్తించామన్నారు. అప్పుడే చెప్పాను తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే వారి సంక్షేమ అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పా నని, ఇచ్చిన మాటకు కట్టుబడి మీకు ఇంటి స్థలాలు ఇచ్చేం దుకు మొదటి ప్రాధా న్యత ఇస్తానన్నారు. పార్టీల తో సంబంధం లేకుండా అందరికీ ఇంటి స్థలాలు ఇచ్చి,ఇల్లు మంజూరు చేయిస్తామన్నారు.నాలుగు మండలాల పాత్రికేయులు ఒకే కుటుంబ సభ్యులుగా కలిసిమెలిసి ఉండాలని వారి శ్రమకు తగిన ఫలి తం త్వరలోనే నా వంతు కృషిచేసి వారికి తగు న్యాయం చేకూరుస్తా నని హామీ ఇవ్వడం జరిగింది. అందరివినతిపత్రాలు తీసుకుని అర్జీట, తహశీల్దార్లకు పంపి వారి ద్వారా పంపిణీ కి కృషి చేస్తామన్నారు.ఇంటిస్థలాలు ఇచ్చి కాలనీ నిర్మిస్తే ఆకాలనీకి శ్రీ బిజీవేముల వీరారెడ్డి జర్నలిస్టు కాలనీగా ఏర్పా టు చేస్తామని పాత్రికేయులు చెప్పగా త్వరలో మీ కళలను సాకరరం చేసి చూపుతానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో పోరుమామిళ్ల, కాశినాయన, కలసపాడు, బి.కోడూరు మండలాల ప్రింట్, ఎలక్ట్రానిక్ విలేఖర్లు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ 28 వ జన్మదిన వేడుకలు మంగళవారం కోడూరు మేజర్ గ్రామ పంచా యతీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పోతురాజు నవీన్ కుమార్, నార్జాల హేమరాజ్ అధ్వ ర్యంలో వైభవంగా జరిగాయి.కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టారు. కోడూరు గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు రుచికరమైన భోజనాలు ఏర్పాటు చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుడిగి శివయ్య, తెలుగు దేశం పార్టీ నాయకులు బత్తిన ఆనంద్ యాదవ్, సయ్యద్ లాల్ భాష, సయ్యద్ మెహతాజ్ బేగం, అంకిపల్లె భువనేశ్వర్, పోతురాజు సుమంత్ కుమార్, కొమరాల రాజశేఖర్, ఎద్దల బాలచంగమ్మ, తిమ్మన మంజుల, సౌందర్య, మారెళ్ళ రామకృష్ణ, యామల ఉదయ్, జి మణిదీప్తికుమార్, పగడాల సుబ్బరాయుడు, గుర్రంపాటి మణి, కటారి సూర్యనారాయణ తదితరులు ఎమ్మెల్యే జన్మదిన వేడుకలలో పాల్గొన్నారు.

రెవెన్యూ అధికారులపై కలెక్టర్ ఆగ్రహం

(మొదటి పేజీ తరువాయి) అధికారి ఏవి నరసింహులు, యర్రమనేనిపాలెం విలేజ్ రెవెన్యూ అధికారి కొండయ్య,తోపాటు చిన్నగొల్లపల్లె విలేజ్ సర్వేర్ సుబ్బరాయుడు,లకు సోకాజ్ నోటీసులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు,ఇప్పటికైనా తీరు మార్చుకోకపోతే సస్పెన్షన్లు తప్పవని హెచ్చరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) ద్వారా మరియు రెవెన్యూ సదస్సుల్లో ప్రజల నుండి స్వీకరించిన అర్జీలపై నిర్లక్ష్యం వీడి.. త్వరితగతిన అర్జీదారుల సమస్యలను పరిష్కరించాలని రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం సుండుపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టరు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండలంలో నిర్వహించిన పిజిఆర్ఎస్ మరియు రెవెన్యూ సదస్సుల్లో ప్రజల నుండి అందిన అర్జీల పరిష్కారం ప్రగతిపై తహసీల్దార్, ఆర్ఐ, మండల సర్వేయర్, విఆర్ఓ, విఆర్ఏలతో సమీక్షించారు. ఇందులో భాగంగా భూమి సమస్యలపై సదస్సులో వచ్చిన మొత్తం అర్జీలు ఎన్ని, పరిష్కరించినవి ఎన్ని, పెండింగ్ లో ఉన్నవి ఎన్ని అని తాసిల్దార్ దైవాదీనంను కలెక్టర్ ప్రశ్నించగా... మండలంలో మొత్తంగా భూమి సమస్యలపై 506 దరఖాస్తులు వచ్చాయని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు తహసీల్దార్ దైవాదీనం కలెక్టరుకు వివరించారు. గ్రామాలలో అంశాల వారీగా అర్జీలు పెండింగ్ ఉండడానికి గల కారణాలను విఆర్ఓ, విఆర్ఏ లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ సదస్సుల్లో అందిన అర్జీలను క్షేత్రస్థాయిలో విచారణ చేసి అర్హత మేరకు వేగంగా పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా మూడు రోజుల లోపల ప్రగతి చూపకపోతే తప్పనిసరిగా శాఖా పరంగా వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం కలెక్టరు మాట్లాడుతూ భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసింది. ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోవడం మన అందరి బాధ్యత. ఈ సదస్సులో వచ్చిన మొత్తం అర్జీలను నాణ్యతగా పరిష్కరించడమే అధికారుల లక్ష్యం కావాలి. ఇంకను పెండింగ్ ఉన్న వాటిని అంశం వారీగా ఎస్ఎల్ఏ పరిధి లోగా పరిష్కరించాలని సూచించారు. వచ్చిన అర్జీలలో మ్యూటేషన్స్, అసైన్మెంట్, ఆర్ఓఆర్, భూసేకరణ, దారి సమస్యలు, పౌతి కేసులు, అన్నదమ్ముల భాగ పరిష్కారాలు, డిస్ప్యూట్స్, సివిల్ కేసులు తదితరాలను సమీక్షించి... తీసుకోవల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. క్షేత్ర స్థాయికి వెళ్లే భూసేకరణ, దారి సమస్యలు త్వరగా పరిష్కారం అవుతాయన్నారు. 3 రోజుల్లో దారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని చెప్పారు. అర్హులకు ఖచ్చితంగా న్యాయం జరగాలి. అర్జీల పరిష్కారంలో నాణ్యత, వేగం రెండూ ముఖ్యం. పరిష్కరించలేని అర్జీలకు వాస్తవ కారణాలతో స్పష్టమైన నివేదిక రూపొందించి అర్జీలను పరిష్కరించాలని చెప్పారు. మండలంలో ప్రభుత్వ భూములను ఎక్కడైనా ఆక్రమణ జరిగినట్లు గుర్తిస్తే వెంటనే తొలగించి స్వాధీనం చేసుకోవాలని సూచించారు. తప్పనిసరిగా ప్రభుత్వ భూములకు వాటికి రక్షణ కల్పించాలన్నారు. అనంతరం వివిధ అంశాలలో తగు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ దైవాధీనం రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

బీసీ రుణాల ఇంటర్వ్యూలకు 156 మంది హాజరు

విశాలాంధ్ర – ఒంటిమిట్ట : బీసీ కాపు మైనార్టీ రుణాల ఇంటర్వ్యూలకు 156మంది హాజరయ్యారని మంగళవారం ఒంటిమిట్ట ఎంపీడీవో ప్రసాద్ తెలిపారు రుణాల కోసం అన్ని కులాల వారు 250 మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. బ్యాంకులవారీగా 16 యూనిట్లు ప్రభుత్వం మంజూరు చేసింది అన్నారు ఇందులో ప్రతి యూనిటుకురెండు లక్షల రూపాయలు ప్రభుత్వం కేటాయించి ఉన్నారు ఒక యూనిట్ కు ప్రభుత్వ సబ్సిడీ లక్ష రూపాయలు బ్యాంకు రుణం లక్ష రూపాయలు కేటాయించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట ఎస్ బి ఐ బ్యాంక్ మేనేజర్ జగదీష్ కుమార్ యూనియన్ బ్యాంక్ మేనేజర్ జయ శేఖర్ ఇతర బ్యాంకు మేనేజర్లు పాల్గొన్నారు.

వైద్యులకు సన్మానం

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లెలో వైద్యులు స్వాతిసాయి, నిజాముద్దీన్‌లను వైద్యసిబ్బంది మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ ఏడాది నీట్ పీజీ నందు డాక్టర్ స్వాతిసాయి ప్రతిభ చూపారు. అనంతరం ఆమె కర్నూల్ వైద్యకళాశాలకు ఎండిగా జాయినయ్యారు. అలాగే మరొక డాక్టర్ నిజాముద్దీన్ సిద్ధార్థ వైద్యకళాశాల నందు ఎండిగా జాయినయ్యారు. ఈ నేపధ్యంలో వేంపల్లె మండల ప్రజలకు విశిష్ట సేవలందించి పదోన్నతులపై వెళ్లడాన్ని పురస్కరించుకుని ఈ సన్మానం చేశారు. కార్యక్రమంలో పులివెందుల డివిజన్ మెడికల్ అధికారి శివ,, ప్రసాద్, మహ్మద్, శరణ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆట వస్తువుల వితరణ

విశాలాంధ్ర-పులివెందుల: వేముల మండలం కనంకిందకొట్టాల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మంగళవారం ఆట వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎమ్ఎస్ ఎల్ కంపెనీ చీఫ్ విజిలెన్సు ఆఫీసర్ ఖలీల్‌సొదాగర్ మాట్లాడుతూ క్రీడలు పిల్లల జీవితాలలో ప్రధాన పాత్ర పోషిస్తాయని, వారు మానసికంగా , శారీరకంగా ఆరోగ్యంగా ఎదిగేందుకు ఉపయోగపడుతా యన్నారు. పిల్లలు చదువులో కూడా ఎంతో చురుకుగా ఉంటారని తెలిపారు. తల్లితండ్రులు పిల్లలను చదువుతో పాటు క్రీడలలో కూడా ప్రోత్సహించాలని కోరారు. కార్యక్రమంలో సురేష్ బాబు, డిజిఎమ్ హెచ్ఆర్ రామకృష్ణ, ఎస్ఆర్ మేనేజరు పవన్ రెడ్డి, అసిస్టెంటు మేనేజర్ సింగం సురేష్ రెడ్డి, కోఆర్డినేటర్ లు ప్రధానోపాధ్యాయులు మల్లి కార్జున తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలల్లో గెలుస్తాం: కాంగ్రెస్

విశాలాంధ్ర-పులివెందుల: రాబోవు స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ గెరగేసి గెలుస్తుందని ఆ పార్టీ పులివెందుల సీనియర్ నాయకుడు కేతిరెడ్డి తిరుపాల్‌రెడ్డి ధీమా వ్యక్తంచేశారు. కడప నగరం లో మంగళవారం కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షురాలు షర్మిలారెడ్డి ఆదేశాల మేరకు చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్బంగా జిల్లా అధ్యక్షురాలు విజయజ్యోతిని సంప్రదించారు. ఆయన మాట్లాడుతూ భవిష్యత్‌లో కాంగ్రెస్‌పార్టీ పటిష్టత గురించి అలాగే కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వ హయాంలో చేపట్టిన సంక్షేమ పథకాల గురించి వాటిని ఎలా గడప గడపకు తీసుకెళ్లాలో జిల్లా అధ్యక్షురాలు విజయజ్యోతి నుంచి సలహాలు తీసుకున్నామన్నారు. అదే విధంగా మరిన్ని సలహాలను కూడా సీనియర్ నేత తులసిరెడ్డి ద్వారా తెలుసుకుంటానని తెలిపారు. గత ప్రభుత్వ తరహాలోనే ఎన్డీయే కూటమి ప్రభుత్వం కూడా ప్రజా వ్యతిరేకత ఎదుర్కొంటుందన్నారు. ఇప్పటికే విద్యుత్ చార్జీలు, మద్యం ధరలు పెంచా రన్నారు. ఇదేమిటంటే గత ప్రభుత్వం తాహతుకు మించి అప్పులు చేసిందని, వడ్డీ చెల్లిం పులకే ప్రభుత్వ రాబడి సరిపోతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పడం ఆశ్చర్యానికి గురిచేస్తోందన్నా రు. ఉచిత హామీలు ఇచ్చేటప్పుడు గత ప్రభుత్వం చేసిన అప్పుల కనిపించవా అని ప్రశ్నించారు. ప్రజా వ్యతిరేకతను ప్రజల్లో తీసుకెళ్లడం, కాంగ్రెస్ సంక్షేమ పథకాలను వివరించడం తమ కర్తవ్యమన్నారు. కావున స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉమ్మడి కడప జిల్లా వ్యాప్తంగా అత్యధిక స్థానాలు కైవశం చేసుకుంటామని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు.

శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి :డిప్యూటీ డీఈఓ

విశాలాంధ్ర - కడప : శిక్షణ తరగతుల ను సద్వినియోగం చేసుకొని చిన్నపిల్ల లకు పూర్వ ప్రాథమికలో పునాది అభ్యసనం మెరుగు పరచాలని అంగన్వాడీ వర్కర్లు కు డిప్యూటీ డిఇఓ శివ ప్రకాష్ రెడ్డి లక్కిరెడ్డిపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ పద్మావతి సూచించారు. రామాపురం మండలంలోని నీలకంఠరావుపేట జిల్లా పరిషత్ హై స్కూల్ లో సోమవారం జాతీయ నూతన విద్యా విధానం లో భాగంగా జ్ఞాన జ్యోతి 120 శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. మొదటి రోజున డిప్యూటీ డీఈవో హాజరై మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమం ఆరు రోజులు పాటు నిర్వహిస్తారని ఈ శిక్షణా తరగతులను సద్వినియో గం చేసుకొని అంగన్వాడి కేంద్రానికి మూడు సంవత్సరాల చిన్న పిల్లలు వస్తుంటారని పూర్వ ప్రాథమిక విద్య ను అంగన్వాడీ కేంద్రా ల నుండే అందించాలని వారు కోరారు. పిల్లల పునాది అభ్యసనం మెరుగుపరచడానికి విద్యార్థులను బలోపేతం చేయడానికి వారి సముద్రాభివృద్ధికి ఈ శిక్షణ తరగతులు వినియోగించుకోవా లన్నారు. ఈ శిక్షణ కార్యక్రమానికి వారి వెంట మండల విద్యాశాఖ అధికారి రామకృష్ణుడు హాజరయ్యారు డిఆర్పిలుగా కుమార్ స్వామి వెంకటసుబ్బయ్య పార్థసారధి ఐసిడిఎస్ సూపర్వైజర్లు సుజాత రెడ్డి హుస్సేనమ్మ అంగన్వాడీ కార్యకర్త పాల్గొన్నారు.

ఘనంగా సీఎం రమేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పులివెందుల: అనకాపల్లి ఎంపీ కడప జిల్లా వాస్తవ్యుడు ప్రముఖ పారిశ్రామికవేత్త సీఎం రమేష్ జన్మదిన వేడుకలు పులివెం దుల నియోజకవర్గం లింగాల సమీపంలో గల దీనబంధు మానసిక బుద్ధి మాంద్యుల ఆశ్రమంలో వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ మార్కెట్ డైరెక్టర్ వంగల. శశి భూషణ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాబంధు అనేకమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించిన వ్యక్తి సీఎం రమేష్ అని తెలిపారు అలాగే రాష్ట్ర సంస్కృతి శాఖ కన్వీనర్ భాను ప్రకాష్ మాట్లాడుతూ సీఎం రమేష్ మానవత్వం ఉన్నటువంటి మనిషిగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో మానసిక బుద్ధి మాంద్యుల, బ్రెడ్ ,పండ్లు,పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్ర మంలో పులివెందుల అధ్యక్షుడు వై.నవీన్,ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షు లు శ్రీరాములు , కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పగడాల రాజశేఖర్, విష్ణు యాదవ్ ,కృష్ణ ,రమణారెడ్డి పాల్గొన్నారు.

వేంపల్లిలో: మంగళవారం అనకాపల్లి ఎంపీ కేంద్ర రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ సీఎం రమేష్ నాయుడు జన్మదిన వేడుకలను బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి

హరిప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా రమేష్ పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకుని రాజీవ్ నగర్ కాలనీ లో ఉన్న అమ్మ అనాథ వృద్ధుల శరణాలయంలో వృద్ధుల మధ్య కేక్ కట్ చేసి అన్నదానంతో పాటు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు పి సుస్మా, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు దొంతు సుమన్, మండల శాఖ అధ్యక్షుడు %ఎ% ఈశ్వర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు కటిక వెంకటేష్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు మునగల చంద్ర, ఎస్సి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ముద్ది శివకృష్ణ, విష్ణు వర్ధన్ ,మణి, శ్రీను పవన్, కేశవ ఆశ్రమ నిర్వాహకుడు వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

బోధకొట్టం దగ్ధం

విశాలాంధ్ర-గాలివీడు: మండల పరిధి గరుగుపల్లి గ్రామం ఇడవన్ చేను పల్లెకు చెందిన కె. లోకేష్ రెడ్డికి చెందిన బోధకొట్టం మంగళ వారం మధ్యాహ్నం దగ్ధమయ్యింది. అందులో ఉలవలు బియ్యం సుమారు రూ. 50 వేలు విలువజేసే ధాన్యం పూర్తిగా దగ్ధమయినట్లు బాధితులు తెలిపారు.ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి ప్రభుత్వం తరుపున ఆదుకోవాలని బాధితులు విజ్ఞప్తి చేశారు.

మైనార్టీల పక్షపాతి చంద్రబాబు

మాజీ డిప్యూటీ మేయర్ బి. ఆరిపుల్లా

విశాలాంధ్ర-కడపకార్పొరేషన్ : రాష్ట్రంలో. మైనారిటీలకు నేనుంద అం టూ భరోసా ఇస్తూ మైనర్ల తే పక్షపాతిగా చంద్రబాబు పాలన కొనసాగిస్తున్నారని ఇమామ్ లకు మౌజన్ ల వేతనాల 45 కోట్ల రూ.విడుదల,రంజాన్ తోఫా కొనసాగి స్తున్నందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని మాజీ డిప్యూటీ మేయర్ ఆరిపుల్లా అన్నారు మంగళవారం ఆయన విలేకరుల తో మాట్లాడుతూఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్ర బాబు మైనార్టీల పక్షపాతి అని,మైనార్టీల సంక్షేమం కోసం ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారన్నారు. మైనార్టీల సంక్షేమం లో భాగంగా ఇమామ్, మౌజమ్‌ల గౌరవవేతనాల కు 45 కోట్లు మంజూరు చేసారన్నారు.రాష్ట్రంలోని ఇమామ్, మౌజమ్‌ల గౌరవవేతనాల కోసం నిధులు విడుదల చేసి చంద్ర బాబు మైనార్టీల పక్షపాతిగా నిరూపించుకున్నార న్నారు. 2024 ఏప్రిల్ నుంచి గౌరవ వేతనాలు చెల్లింపును చంద్రబాబు ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవడం అభినందనీయం అన్నారు.అలాగే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో నిలిపేసిన రంజాన్ తోఫా పునరుద్ధరించి రాష్ట్రంలోని ప్రతి పేద ముస్లిం కుటుంబం సంతోషంగా రంజాన్ పండుగ జరుపుకోవాలని రంజాన్ తోఫా విడుదల చేయడంతో ఈ ఏడాది రంజాన్ సుఖ సంతోషాలను తీసుకువస్తుందని అన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియ చేస్తున్నానని తెలిపారు.

బీసీ,కాపు కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

విశాలాంధ్ర - టీ.సుండుపల్లె: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎండిఓ సుధాకర్ రెడ్డి, బ్యాంకు మేనేజర్ల ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా బీసీ కార్పొరేషన్ కాపు కార్పొరేషన్ సబ్సిడీ లోన్లకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ సబ్సిడీ లోన్లకు 336 మంది అప్లికేషన్ దారులు అప్లై చేసుకోగా మంగళవారం ఎండిఓ సుధాకర్ రెడ్డి అధికారుల తో కలిసి బ్యాంకర్లతో ఇంటర్వ్యూ ద్వారా 273 మంది అర్హీదారుల నుండి పత్రాలను సేకరిం చారు, బీసీ కార్పొరేషన్ ద్వారా 40 సబ్సిడీ లోన్లు ఉండగా కాపు కార్పొరేషన్ నుండి 11, ఈ డబ్ల్యూసి ఒకటి మొత్తం 52 లోన్లు ఉన్నట్లు ఎంపీడీవో తెలిపారు, అర్హులైన వారికి ఐదు లక్షల వరకు సబ్సిడీ లోన్లు బ్యాంకుల ద్వారా పొందు తారన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఆనంద్, మహేంద్ర నాయుడు, ఎస్ బి ఐ బ్యాంకు సుండుపల్లె ఫీల్డ్ ఆఫీసర్ శివ, తో పాటు ఏపీజీబీ బ్యాంక్ రాయవరం, కెనడా బ్యాంక్ సుండుపల్లి, యూనియన్ బ్యాంక్ సానిపాయి, హాజరైనట్లు తెలిపారు.

ప్రజా పాలనలో కూటమి ప్రభుత్వం విఫలం: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: ప్రజా పాలనలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం విఫలమైందని మాజీ రాజ్యసభ సభ్యులు తులసిరెడ్డి విమర్శించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు చెప్పిన హామీలన్నీ నెరవేర్చాలన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి నేటికి 8 నెలలు, 6 రోజులు కావస్తోందని, ఇప్పటివరకు సంక్షేమ పెన్షన్లు, ఉచిత గ్యాస్ తప్ప ఎన్నికల్లో ఇచ్చిన హామీలు, పథకాలను అమలు చేయ లేదన్నారు. కమిటీలతో, ప్రణాళికలతో కాలయాపన చేస్తున్నారన్నారు. బాబు షూరిటీ.... భవిష్యత్తు గ్యారం టీ అని... బాబు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయకుండా పక్కన బెట్టారన్నారు. యువతకు 20 లక్షల ఉపాధి అవకాశాలు లేదా నెలకు రూ.3000 రూపాయలు నిరుద్యోగ భృతి, స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15000, ఇంట్లో ఎంతమంది పిల్లలు చదివితే అంతమందికి రూ.15000 ఇస్తా మని చెప్పి ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రూ. 1.30 లక్షల కోట్ల అప్పు చేశారని, ఆ డబ్బు ఏం చేశారని ప్రశ్నిస్తే చెప్పే నాదుడే కరువయ్యా రన్నారు. ఇంత అప్పు చేసిన అభివృద్ధి, సంక్షేమం, ఉనికే లేదని ఎద్దేవా చేశారు. డాక్టర్ వైయస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాల యాన్ని కడప నుంచి విజయవాడకు లేదా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయానికి తరలిం చేందుకు కుట్ర జరుగుతుందన్న విమర్శ లు వస్తున్నాయని అటువంటి ఆలోచన లు మానుకోవాలని ప్రభుత్వాన్ని హెచ్చరించా రు. యువగళంలో వచ్చిన రిప్రజెంటేషన్, జనవాణి రూపంలో జనసేనకు వచ్చిన వినతులు మరియు ఆన్లైన్లో వచ్చిన సూచనలు అన్ని క్రోడీకరించి ప్రజా మేనిఫెస్టో తయారుచేశామని చెప్పుకుంటున్న కూటమినేతలు సూపర్ సిక్స్ పథకాలను తక్షణమే అమలు చేయాలని లేనియెడల ప్రజా ఆందోళన తప్పదని కాంగ్రెస్ పార్టీ కూటమి నేతలను డిమాండ్ చేస్తోందన్నారు.

సెప్టిక్ ట్యాంకు నిండితే కార్యాలయంలో సంప్రదించండి :కమీషనర్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : నగర పంచాయతీ పరిధిలోని నివాసితులు తమ గృహాల్లోని సెప్టిక్ ట్యాంకులు నిండితే వాటిని తొలగిం చేందుకు మున్సిపల్ కార్యాలయంలో సంప్ర దించాలని కమీషనర్ శేషఫణి తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాను సారం ఒక్కో ట్యాంకరుకు రూ.2వేలు రుసుం చెల్లించిన పిదప గల్వర్ మిషన్, నమస్తే పథకంలో భాగంగా ప్రొఫైలింగ్ కాబడిన సెప్టిక్ ట్యాంకు క్లీనింగ్ వర్కర్స్ ద్వారా నిర్దేశిత సమయంలో సెప్టిక్ ట్యాంకులోని నీటిని తొలగించడానికి వీలు కలుగుతుందని ఆయన వివరించారు.

విద్యార్థులకు క్యూఆర్ కోడ్‌పై అవగాహన

విశాలాంధ్ర-పెద్దమండ్యం : మండలంలో నిశిద్దవరం గ్రామం సచివాలయ పరిధిలో గల గ్రామాలలో సచివాలయ మహిళా పోలీస్ నాగజ్యోతి మంగళవారం జిల్లా ఎస్పీ విద్యా సాగర్ నాయుడు ఆదేశాలమేరకు సోషల్ మీడియా రోడ్ భద్రత మహిళా భద్రత తప్పుడు సమాచారం పోస్ట్ చేయడం ర్యాగింగ్ బాల్యవివాహాలు గంజాయి మాదకద్రావ్యలు సైబర్ నేరాలపై అవ గాహన అన్నమయ్య జిల్లా పోలీస్ వార్తలు సమాచారం కోసం క్యూ ఆర్ కోడ్ ద్వారా గని లేదా పై లింక్ ద్వారా గని సమాచారం పొందవచ్చని తెలిపారు. ఈ కార్య క్రమము విద్యార్థులకు కస్తూర్బా గాంధీ బాలికవిద్యాలయంలో విద్యార్థులకు మహిళా పోలీస్ తెలిపారు.

సబ్సిడీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర -అట్లూరు:ప్రజా సంక్షేమ దృష్ట్యా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ఇచ్చే సబ్సిడీ రుణాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని అట్లూరు ఎంపీ డీవో భాస్కర్ బాబుఅన్నారు. బిసి, ఓసి వర్గాల రుణాల కేటాయింపులో భాగంగా స్థానిక ఎంపీడీవో సభా భవనంలో మంగళవారం బ్యాంక్ అధికారుల ఆధ్వర్యంలో రుణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంట ర్వ్యూలు నిర్వహించారు. ఎంపీడీవో భాస్కర్ బాబు మాట్లాడు తూ ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధి కోసం మండలానికి గాను 30 యూనిట్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. రుణాలకు 375 మంది ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవడం జరిగిం దన్నారు. అయితే జరిగిన ఇంటర్వ్యూలో 365 మంది అభ్యర్థులు హాజరై నారని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో అట్లూరు బ్యాంకు మేనేజర్ జస్వంత్ కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ రాయుడు, యూనియన్ బ్యాంక్ మేనేజర్ వెంకటేశ్వర్లు, పంచాయతీ సెక్రెటరీ ఆనంద రావు ,వెంకటసుబ్బయ్య , వెల్ఫేర్ అసిస్టెంట్లు,సిబ్బంది పాల్గొన్నారు.

కె.ఎస్.ఆర్.ఎం. ఇంజనీరింగ్ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగర శివారులోని కె ఎస్ ఆర్ ఎం ఇంజనీరింగ్ కళాశాలలో ఎం ఈ ఐ ఎల్ కె యస్ ఆర్ ఎం ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహించిన ప్రాంగణ నియామకాల్లో 80 మంది విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ వి ఎస్ ఎస్ మూర్తి తెలిపారు. ఇందులో 52 మంది సివిల్, 13 మంది మెకానికల్, 15 ఈఈఈ విద్యార్థులు, ఎంపికైనవారికి ట్రైనింగ్ కాలంలో సంవత్సరానికి రూ.2.3 లక్షలు, ట్రైనింగ్ పూర్తయిన వారికి రూ.5 లక్షలు వేతనం ఉంటుందన్నారు. ఎంపికైన విద్యార్థులను ఉద్దేశించి మేనేజింగ్ డైరెక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ మా విద్యార్థులు వృత్తి నైపుణ్యాల ను మరియు ప్రతిభ పాటవాలను ఉపయోగిం చుకొని ఈ ప్రాంగణ ఎంపికల్లో విజయం సాధించినం దుకు గాను అభినందించారు. కరస్పాండెంట్ కందుల రాజేశ్వరమ్మ, వైస్ ఛైర్మన్ కందుల మదన్ మోహ న్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ వి ఎస్ ఎస్ మూర్తి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టీ ఎన్ ప్రసాద్, డీన్ లు వివిధ విభాగాల అధిపతులు ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

అర్జీదారులకు కోరిన సమాచారాన్ని అధికారులు ఇవ్వాలి

సమాచార శాఖ అధికారి ఎస్. సూర్య మోహన్

విశాలాంధ్ర-రాజంపేట: సమాచార హక్కు చట్టం 2005 ద్వారా ప్రజలు కోరే సమాచారాన్ని అర్జీదారులకు సంబం ధిత అధికారులు అందజేయాలని రాజంపేట పురపాలక సంఘం పౌర సమాచార అధికారి సూర్య మోహన్ తెలిపారు. మంగళవారం రాజంపేట పట్టణంలోని ఉస్మా నగర్ 1,2, అమ్మవారి శాల వీధి, ఈడిగ పాలెం పరిధిలోని ప్రజలకు సమాచార చట్టం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్. సూర్యమోహన్ మాట్లాడుతూ అర్జీదారులు కోరిన సమాచా రాన్ని సంబంధిత అధికారులు స్పష్టంగా ఇవ్వాలని కోరారు. అర్జీ దారులను కార్యాలయాల చుట్టూ తిప్పు కోకుండా వారికి సకాలంలో ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ హరినాథ్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

చెమ్మలపల్లి గ్రామంలో పొలం పిలుస్తుంది



విశాలాంధ్ర - ఖాజీపేట : మండల పరిధిలోని చెమళ్లపల్లి పంచాయతీ చెమళ్లపల్లి గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి నాగర్జున ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కె.వి.కె శాస్త్రవేత్తలు వి.శిల్పకళ, డాక్టర్ కే సాయి మహేశ్వరి శాస్త్రవేత్తలు ఫీల్డ్ విజిట్లో భాగంగా నువ్వుల పంటలను పరిశీలించి కాండం ఎండు తెగుల పై మాంకజబ్ లేదా కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రాములు లీటర్ నీటికి సిఫారసు చేయడం జరిగింది. వరిలో జింక్ నివారణకి రెండు గ్రాములు జింక్ సల్ఫేట్ 2గ్రాములు 5గ్రా యూరియా కలిపి ఐదు రోజుల విధిలో కనీసం మూడుసార్లు పిచికారి చేయవలసిందిగా తెలిపారు. డ్రోన్ ద్వారా చెరుకు పంట పై పిచికారి చేయడం ప్రదర్శించారు. వ్యవసాయ అధికారి చెమ్ముల పల్లెలో రైతు రిజిస్ట్రేషన్ పరిశీలించడం జరిగినది. ఈ కార్యక్రమంలో యన్.వెంకట్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

ఎపిఎండిసి కి నష్టం వచ్చే టెండర్లు రద్దు చేయాలి :సిపిఐ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ప్రపంచంలో ప్రఖ్యాతి గాంచిన మంగంపేట ఏపీఎండిసి కి నష్టం వచ్చే అక్రమ టెండర్లను తక్షణం రద్దు చేయాలని సిపిఐ అన్నమయ్య జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు, జిల్లా కార్యవర్గ సభ్యులు తుమ్మల రాధాకృష్ణ డిమాండ్ చేశారు.అక్రమ టెండర్లు రద్దు చేయాలని మంగళవారం ఉదయం టోల్ గేట్ వద్ద ఉన్న గాంధీ విగ్రహం వద్ద సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు దార్ల రాజశేఖర్, ఎఐటియుసి ఏరియా సహాయ కార్యదర్శి దాసరి జయచంద్ర అధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా నరసింహులు, రాధాకృష్ణ మాట్లాడుతూ ఎపిఎండిసి యాజమాన్యం చేపట్టిన అక్రమ టెండర్లను తక్షణం రద్దు చేసి సంస్థను కాపాడాలని డిమాండ్ చేశారు.అక్రమ టెండర్ల వలన అనేక పల్వరైజింగ్ మిల్లులు మూతపడి, అందులో పనిచేస్తున్న కార్మికులు రోడ్డపాలౌతారన్నారు. అక్రమ టెండర్లను రద్దు చేసే వరకు ఉద్యమాలను కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య, డిహెచ్ పిఎస్ నియోజకవర్గ కార్యదర్శి మోడి శివయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యురాలు సి నాగమ్మ,మహిళా సమాఖ్య నియోజకవర్గ కార్యదర్శి మరస కృష్ణవేణి,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి ఎం జయరామయ్య, పుల్లంపేట మండల కార్యదర్శి రాజబోయిన సెల్వం కుమార్,పల్లపు గంగయ్య తదితరులు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

మైనర్ పిల్లలకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై చర్యలు

వాహనాల తనిఖీలో అర్బన్ సీఐ రాజగోపాల్

విశాలాంధ్ర -బద్వేలు : మైనర్ పిల్లలకు వాహనాలు ఇచ్చి ఎక్కడపడితే అక్కడ రోడ్డు ప్రమాదాలకు గురైతే వారి తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని బద్వేలు అర్బన్ సీఐ రాజగోపాల్ అన్నారు మంగళవారం సాయంత్రం పలువురు పోలీస్ సిబ్బందితో కలిసి నెల్లూరు రోడ్డు ప్రధాన రహదారులలో వాహనాలు తనిఖీ చేపట్టిన అర్బన్ సీఐ రాజగోపాల్ మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ వాహనాల కు సంబంధించిన పత్రాలను ఎప్పటికప్పుడు సరి చూసుకుం టూ ఉండాల న్నారు. మైనర్ పిల్లలకి చిన్న వయసులో వాహనాలు ఇస్తే అనేక రోడ్డు ప్రమాదాలకు గురి అయ్యే అవకాశం ఉందని మైనర్ పిల్లలకి తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వకూడదని అలా ఇస్తే వారి తల్లిదండ్రుల పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు, త్రిబుల్ రైడింగ్, మొబైల్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వలన పలు ప్రమాదాలకు దారితీస్తుంది అన్నారు, వాహన దారులు ప్రతి ఒక్కరు కూడా పోలీస్ నిబంధనలు పాటిస్తూ వారి కుటుంబ సభ్యులను దృష్టిలో పెట్టుకొని వాహనాలు నడిపినప్పుడే సురక్షితంగా గమ్యం చేరుకుంటా రని వారు తెలిపారు, వాహనాలు తోలేటప్పుడు అతివేగం తగ్గించి నెమ్మదిగా వాహనాలను నడపాలని వారు సూచిం చారు. అలాగే రోడ్డుపై ఎక్కడపడితే అక్కడ ఆటోలు, ద్విచక్ర వాహనాలు, తోపుడు బండ్లు నిలిపి ట్రాఫిక్ అంతరానికి గురికాకూడదని పలువురికి వాహనాల తనిఖీ అనంతరం సిఐ రాజగోపాల్ సూచించారు. వాహనాల తనిఖీలో అర్బన్ ఎస్ఐ సత్యనారాయణ డ్రైవర్ సుధాకర్, హోంగార్డు ప్రకాష్ పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పథకాలు, ప్రాజెక్టుల అమలు పురోగతిపై సమీక్ష

(మొదటి పేజీ తరువాయి) ప్రొద్దుటూరు శాసనసభ్యులు ఆదినారాయణ రెడ్డి, పుట్ట సుధాకర్ యాదవ్, వరదరాజుల రెడ్డి విధ శాఖల అధికారులు ఈ సమీక్షకు హాజరయ్యారు. ప్రధాని నరేంద్ర మోడీ సంకల్పం వికసితభారత్ 2047 ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధ్యేయం స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంతో నిర్వహించే కార్యాచరణ ద్వారానే కడప పార్లమెంట్ పరిధిలోని ఇప్పుడున్న సవాళ్లను అధిగమించి విజయవంతంగా "వికసిత కడప" గా రూపుదిద్దవచ్చు అనే లక్ష్యంతో సమీక్ష నిర్వహించారు.ఇప్పటివరకు నేను చేసినటువంటి జిల్లాల సమీక్షల పర్యటనల అన్నింటికన్నా కడప జిల్లా సమీక్ష కోసం జిల్లా అధికారులు ఇచ్చిన సమాచారం చాలా చక్కగా ఉంది. ప్రధాని మోడీ సంకల్పం వికసిత్ భారత్ 2047 ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధ్యేయం స్వర్ణాంధ్ర 2047 సాధన దిశగా సమాచారం పొందు పరచినందుకు జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి అభినందించారు. అనంతరం ఇరవై సూత్రాల కార్యక్రమాల అమలు చైర్మన్ లంకా దినకర్ మాట్లాడుతూ గండికోటను పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి 78 కోట్లు కేంద్ర ప్రభుత్వం సహాయం చేస్తుంది. పుష్పగిరి దేవాలయం వద్ద వసతి గృహాల కోసం 3 ఎకరాల భూమి రెవిన్యూ శాఖ ద్వారా సేకరించడం జరిగిందన్నారు. టెంపుల్ టూరిజం సర్క్యూట్ క్రింద ఒంటిమిట్ట, దేవుని కడప లక్ష్మి వేకటేశ్వర స్వామి దేవాలయం, పుష్పగిరి చెన్నకేశవ స్వామి దేవాల యం, బ్రహ్మం గారి మఠం, సిద్ ఔట్ ఫోర్ట్ వంటి పర్యటక ప్రదేశాలను సర్క్యూట్ క్రింద పెట్టడం జరిగిందన్నారు. మంగంపేట బైరైటీస్, పులివెందుల వద్ద సున్నపురాయి మరియు బైరైటీస్, ఎర్రగుంట్ల వద్ద నాపరాయి మరియు ఇతర మైనింగ్ మెటీరియల్ కడప జిల్లాలో ఉన్నా జరగాల్సినంత అభివృద్ధి, ఉపాధి లేదు. సక్రమమైన మార్గాలలో పారిశ్రామికీకరణ జరిపి జిల్లాలో ఉపాధి అవకాశాలను పెంచి స్వర్ణాంధ్రలో భాగస్వామ్యం అయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకొని వికసిత భారత్ కు బాటలు వేయాలన్నారు. సమీక్షలో ఉపాధిహామీపథకం మెటీరియల్ కాంపోనెంట్ వినియోగం 2019 24 మధ్య జరిగిన అవకతవకలు ప్రస్తుత అమలు తీరు పైన, ప్రతి గ్రామ పరిధిలోని ప్రతి గృహానికి సురక్షిత త్రాగు నీరు ఇచ్చే సంకల్పంతో ప్రభుత్వం నిర్వహిస్తున్న జల్ జీవన్ మిషన్ అమలు తీరు కడప పట్టణంలో అమృత్ పథకం నిధుల వినియోగంతో సాధించిన ఫలితాలు, అమృత్ 2.0 లక్ష్యాల పైన, గ్రామీణసడక్ యోజన, లాక్ పతి దీదీ, గరీబ్ కళ్యాణ్ అన్నయోజన, పీఎంసూర్యఘర్, కుసుమ్, పీఎంఆవాస యోజన, పీఎం విశ్వకర్మ యోజన, కడప పులివెందుల పట్టణ అభివృద్ధి నిధుల వినియోగ ప్రణాళిక, కేంద్ర ప్రాయోజిత పథకాల అమలు తీరుతో పాటు, జిల్లాను హార్టికల్చర్ హబ్ గా మైనింగ్ మెటీరియల్ తో వస్తు తయారీ కేంద్రంగా మలచడానికి ప్రణాళికలు మరియు కొప్పర్తి పారిశ్రామిక కేంద్రం మరియు జిల్లాలో పారిశ్రామికీకరణ అభివృద్ధి తదితర అంశాల పైన జిల్లా కలెక్టర్ గారు మరియు అధికారులతో సమీక్ష చేశారు. జిల్లాలో మొత్తం 1922 గ్రామీణ ప్రాంతంలో 2.91 లక్షల గృహాలకు గాను 2.77 లక్షల గృహాలకు నీటి కుళాయిలు బిగించినట్లు లెక్కలు ఉన్నా కుళాయిలలో నీరు రావడం లేదు, దీర్ఘకాలిక నీటి వనరుల లభ్యత ఆధారంగా పల్స్ సర్వే అనంతరం ప్రతి ఇంటికి సురక్షిత త్రాగు నీరు కుళాయి ద్వారా ఇవ్వాలంటే ఇప్పుడు రూ.2,790 కోట్లు అవసరం అవుతున్నాయన్నారు. గత ప్రభుత్వం సకాలంలో నాణ్యతతో ప్రణాళిక బద్ధంగా పనులు చేయలేదు కాబట్టి ఇప్పుడు సవరించిన వ్యయం ఇంత భారీగా పెరిగిందన్నారు. ఈ సమావేశంలో సాగునీటి ప్రాజెక్టులు," గ్రామీణ సడక్ యోజనడ్రోన్ పైలట్ ప్రాజెక్ట్, పీఎంఏవై, ఇప్పుడు అమృత్ 2.0, పి.ఎం సూర్య ఘర్ యోజన, వ్యవసాయం, పీఎం విశ్వకర్మ యోజన, పీఎం స్వనిధి, జాతీయ ఆహార భద్రత చట్టం, రాష్ట్రీయ గోకుల్ మిషన్ తదితర వాటిపై చర్చించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు జిల్లా ప్రగతిపై నియోజకవర్గాలపై అభివృద్ధిపై సమగ్రంగా సమీక్షించారు.

చట్ట పరిధిలో ప్రజా సమస్యలు వేగంగా పరిష్కరించాలి: ఎస్పీ

విశాలాంధ్ర-రాయచోటి: చట్ట పరిధిలో ప్రజా సమస్యలు వేగంగా పరిష్కరించాలని జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు అన్నారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, తల్లిదండ్రులకు వేధింపులు, భర్త/అత్తారింటి వేధింపులు, భూ-ఆస్తి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్ లైన్ మోసం, ప్రేమపేరుతో మోసం, ఇతర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకోగా, వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని తెలిపారు. మదనపల్లి టౌన్ బసినికొండ జన్మభూమి కాలనీ కేదారేశ్వరి దేవాలయంలో నివాసం ఉంటున్న మాండలిక వెంకటశాస్త్రి నడవలేని స్థితిలో తన సమస్యను ఎస్పీకి చెప్పుకొనుటకు జిల్లా పోలీసు కార్యాలయానికి రావడంతో విషయం తెలుసుకున్న ఎస్పీ తన ఛాంబర్ నుండి బాధిత శాస్త్రీ వద్దకు వెళ్ళి సమస్యపై ఆరాతీశారు. వివరాలు తెలుసుకొని చట్ట పరిధిలో వారికి న్యాయం చేయాలని మదనపల్లి డిఎస్పీని ఆదేశించారు.

నిబంధనలు పాటించకపోతే చర్యలు

విశాలాంధ్ర - బద్వేలు : వాహనాలు తోలే ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించి వాహ నాలు తోలాలని రూరల్ సీఐ నాగభూషణ్ వాహనాల తనిఖీలలో పలువురికి తెలియ జేశారు. మంగళవారం సాయంత్రం బద్వేల్, అట్లూరు మండల పరిధిలోని పలు ప్రధాన రహదారులలో వారు పలువురు పోలీస్ సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ నిర్వహించారు. అనంతరం సీఐ నాగ భూషణ్ మాట్లాడుతూ వాహనాలు తోనే ప్రతి ఒక్కరు అతివేగాన్ని తగ్గించి నెమ్మదిగా వాహనాలు నడిపినప్పుడే సురక్షి తంగా గమ్యం చేరుకుంటారన్నారు, వాహ నాలు తోలే సమయంలో మొబైల్ మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపడం వలన అనేక ప్రమాదాలకు దారి తీస్తుం దన్నారు, అలాగే ఆటో వారు కెపాసి టీ నుంచి ప్రయాణికులను ఎక్కించు కోవడం చట్టరీత్యా నేరమన్నారు. వాహనా లకు సంబంధించిన పత్రాలను ఎప్పటిక ప్పుడు సరి చేసుకుంటూ ఉండాలని పలువురు వాహనదారులకు పలు రకాల సలహాలు సూచనలు ఇచ్చారు, వాహనాలు తనిఖీలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గండికోటలో పుష్కలంగా వనరులు

రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక కార్యదర్శి అజయ్ జెన్

విశాలాంధ్ర - జమ్మలమడుగు : గండికోటలో వనరులు పుష్కలంగా ఉన్నాయని రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక కార్యదర్శి అజయ్ జెన్ సంతోషం వ్యక్తం చేశారు. మంగళవారం జమ్మలమడుగు మండలంలోని గండికోట పర్యాటక ప్రాంతాన్ని ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, టిడిపి ఇన్చార్జ్ భూపేష్ రెడ్డి తో కలిసి తిలకించారు. గండికోట పర్యాటక అభివృద్ధిలో భాగంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డితో చర్చించారు. ప్రపంచ స్థాయిలో ప్రఖ్యాత పర్యాటక కేంద్రంగా గండికోటను తీర్చిదిద్దుతామన్నారు. పర్యాటక అభివృద్ధి ప్రణాళికలో భాగంగా మొదట ఒబెరాయి స్టార్ హోటల్ నిర్మించే ప్రాంతాన్ని, గండికోట రిజర్వాయర్ బ్యాక్ వాటర్, అడ్వెంచర్ ప్రాంతంలో రోప్ వే నిర్మాణం, తదితర ప్రాంతాల్లో రాష్ట్ర విద్యార్థి శాఖ ప్రత్యేక కార్యదర్శి అజయ్ జెన్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సాయి శ్రీ తాసిల్దార్ శ్రీనివాసులు రెడ్డి, టూరిజం అధికారి సురేష్ కుమార్, ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

క్షయవ్యాధిపై అవగాహన

విశాలాంధ్ర- కడప : ఈనెల 17 నుండి మార్చ్-23 వరకు -క్షయ వ్యాధి నివారణావారోత్సవాలాలో భాగంగా కేంద్ర ప్రభుత్వం , రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా జిల్లా కలెక్టర్ అదే శాలతో వైద్య ఆరోగ్యశాఖ అధికారి, జిల్లా క్షయ నియంత్రనాదికారి వారి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక సంగం బీడీ ఫ్యాక్టరీ నందు క్షయ వ్యాధిపై యూ పి హెచ్ సి డాక్టర్ పూతురాజు వెంకట శ్రావణీ బీడీ కార్మికులకు క్షయ వ్యాధిపై అవగాహన కల్పించారు. రెండు వారాలకుమించి యద తెరపిలేని దగ్గు సాయంకలంపూట జ్వరం క్రమంగా బరువు తగ్గడం ,శాతిలో నొప్పి గళ్ళలో రక్తం పడడం ఈ లక్ష్యాణాలు ఉంటాయని , ఈవ్యాధి గాలి తుపర్ల ద్వార ఒక్కరినుడి ఇంకోక్కరికి సోకుతుందని అయితే క్షయ వ్యాధి పూర్తి నయం అవ్వుతోందని మీరు క్రమంతప్పకుండా ఆరునెలలు మందులు వాడాలని , పౌష్టిక ఆహారం తీసుకోవా లని ఇందుకు కేంద్ర ప్రభుత్వం నెలకు రూ.1000-00 ప్రతి ఒక్క క్షయ వ్యాధి గ్రస్తునికి వారియొక్క వ్యక్తిగత ఖాతలలో జమ చేస్తుందని తెలిపారు. క్షయ వ్యాధి గ్రస్తుని ఇంట్లో వారుకూడా గళ్ళ పరీక్ష చేసుకోవాలని వారికి ఈ వ్యాధి రాకుండా ఉడడం కోసం తగు జాగ్రతలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా సమన్వయకర్త గంటా శివ శంకర్ , సుబ్బారాయుడు ధనుంజయ , శాంతమ్మ,ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

నగరపాలక సంస్థ మేనేజర్‌గా రాజశేఖర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడప నగరపాలక సంస్థ మేనేజర్ గ రాజశేఖర్ ను నియమిస్తూ కమిషనర్ మనోజ్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశం సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్న ఆయనకు మేనేజర్ అదనపు బాధ్యతలు అప్పగించారు.

రాజంపేట అభివృద్ధే నా లక్ష్యం..

రూ 12 కోట్లతో గ్రామీణ ప్రాంతాల రోడ్లకు మహర్దశ - వంద శాతం సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం

నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నడిపించాలన్నదే ఆకాంక్ష- ప్రజల సంతృప్తి ఎంతో సంతోషాన్ని కలిగిస్తోంది

విశాలాంధ్రతో రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి

ప్రజలకు మంచి చేయాలన్నదే మా నాయకుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విధానం.. చెప్పింది చేయడం మా నాయకుడి నైజం.. అదే బాటలో నేను నడుస్తూ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తూ.. అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యత ఇస్తూ అన్నమయ్య జిల్లాలోనే రాజంపేట నియోజకవర్గం అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో ఉండేలా శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నాను.. రాజకీయాలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలి.. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు పేదల హితానికి దోహద పడేలా చేస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వారితో మమేకమవుతున్నా.. అని రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు విశాలాంధ్రతో అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

విశాలాంధ్ర -రాజంపేట: బడుగు, బలహీన వర్గాలకు మరింత సేవ చేయా లనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు స్ఫూర్తితో రాజకీయాలను వేదికగా చేసు కొని నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజలు సంతృప్తి చెందేలా పని చేస్తున్నట్లు తన మనోభావా లను వెల్ల డించారు.ఆ మేరకు నియోజ క వర్గ సమగ్రాభివృ ద్ధికి తన వంతు కృషి చేయడం జరుగుతుందని వెల్లడించారు. తెలుగు దేశం పార్టీని ఆదరిస్తున్న ప్రజల మనోభావాలకు అనుగుణంగా పార దర్శకం గా, అవి నీతి రహితంగా సేవలు అందిస్తున్న ట్లు చెప్పారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడు నెలలకే నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి బాటలు వేస్తున్నారు. చంద్రబాబు ఆలోచనలు.. ఆశ యాలకు అనుగుణంగా నియోజక వర్గంలో అభి వృద్ధి, సంక్షేమం సంక్షేమం రెండు కళ్ళుగా పనిచేస్తు న్నట్లు పేర్కొన్నారు. నియోజక వర్గంలో రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్క ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని తెలి పారు. తమ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల వల్ల పేద ప్రజలు సంతృప్తి చెందడం తనకు ఎంతో ఆనం దాన్ని కలిగి స్తుంద న్నారు. అభివృద్ధికి సంబం ధించి ఇప్పటికే పల్లె పండగ తో పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు.

రూ 12 కోట్లతో గ్రామీణ రోడ్లకు మహర్దశ: నియోజకవర్గ కేంద్రంలోని ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాలు కాకుండా రాజంపేట, నందలూరు, సుండుపల్లి, వీరబల్లి మండలాలలో ఇప్పటికే సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు రూ 12 కోట్లతో 172 వర్కులు మంజూరు కాగా 110 పనులు పూర్తి పూర్తి కావడంతో ఏడు కోట్ల వరకు ఖర్చు చేశారు. మిగిలిన 62 పనులు వివిధ దశల్లో జరుగుతున్నాయి. అందులో భాగంగానే రాజంపేట మండలంలో మట్టి రోడ్లతో కలిపి 54 పనులకు గాను రూ 3 కోట్ల 85 లక్షలు,రూ కోటి 53 లక్షలతో తారు రోడ్లకు నిధులు మంజూరు కావడం జరిగింది. అయితే 28 వర్కులు పూర్తి కావడంతో రూ 3 కోట్లు ఖర్చు చేశారు. నందలూరు మండలంలో 38 వర్కులకు గాను 33 పనులు కోటి 48 లక్షలు ఖర్చు చేశారు. ఐదు వర్కులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయి. వీరబల్లి మండలం లో 52 పనులకు గాను 37 పనులు పూర్తి కావడం జరిగింది. 15 వర్కులు జరుగు తున్నాయి. వీటి నిర్మా ణానికి కోటి 75 లక్షల ఖర్చు చేశారు. సుండుపల్లి మండలంలో 28 వర్కులకు గాను 12 పనులు పూర్తయ్యాయి. మిగిలిన 16 పనులు వివిధ దశల్లో ఉన్నాయి. వీటి నిర్మాణానికి రూ 78 లక్ష లు ఖర్చు చేశారు. గత ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని గాలికి వదిలేయడంతో కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాగానే గ్రామీణ ప్రాంతాల రోడ్లకు మహర్దశ వచ్చిందని ప్రజలు అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.

ముస్లిం, మైనార్టీలపై ప్రభుత్వం వివక్ష

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్రంలోని చంద్రబాబు ప్రభుత్వం ముస్లిం మైనార్టీల పట్ల తీవ్ర వివక్ష ప్రదర్శిస్తూ వారి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహారించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని వైసీపీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మదీన దస్తగిరి, ఇతర మైనార్టీ నేతలు తెలిపారు.కడపలోని మాజీ డిప్యూటీ సీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. జగనన్న హయాంలో ప్రతినెల మసీదుల్లో సేవలు అందిస్తున్న ఇమామ్‌లు, మౌజన్లకు సక్రమంగా గౌరవ వేతనం లభించేదన్నారు. అలాంటిది గత ఎన్నికల సందర్భంగా అమలులోకి వచ్చి ఎన్నికల కోడ్ నాటి నుంచి నేటి వరకు మౌజన్లు, ఇమామ్‌లు గౌరవ వేతనం అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారన్నారు. మతపరంగా బోధనలు చేసే వారిపట్ల చంద్రబాబు ప్రభుత్వం పట్టీపట్టనట్లు వ్యవహారించడం తగదన్నారు. రంజాన్ మాసం ప్రారంభమవుతున్న తరుణంలో ముస్లిం సమాజానికి అదనపు ఖర్చులు వస్తాయన్నారు. ఈ విషయాన్ని కూటమి ప్రభుత్వం పట్టించుకోకపోవడం తగదన్నారు. అంతేకాకుండా మౌజన్లు, ఇమామ్‌లకు సంబంధించి 90 కోట్లు పెండింగ్‌లో ఉండగా, వారిని ఆదుకుంటున్నట్లు కేవలం 45 కోట్లకు సంబంధించి కేవలం జీఓ జారీ చేసి చేతులు దులుపుకోవడం దారుణమన్నారు. దేశ వ్యాప్తంగా ముస్లిం సమాజం వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తుండగా ఆ బిల్లును రాజ్యసభ ముందుకు తేవడం సరికాదన్నారు. ముస్లిం అణగదొక్కే కేంద్రానికి చంద్రబాబు మద్దతు తెలియజేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. పవిత్ర హజ్ యాత్రకు వెళ్లే వారికి తోడ్పాటు అందిస్తూ కోట్లాది రూపాయలు విడుదల చేసిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుం దన్నారు. కేంద్ర ప్రభుత్వానికి మద్దతునిస్తూ ముస్లింలను ఇబ్బందులకు చేసే విధానాలను అవలంభిస్తున్న కూటమి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఈ సమావేశంలో వైసీపీ మైనార్టీ నేతలు , షఫీ, గౌసులాజం పాల్గొన్నారు.

కొల్లాఫారంలో ఈగలు లేకుండా చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-పెద్దమండ్యం : మండలంలో గల.కొల్లాఫారంలలో ఈగలు ఎక్కువగా ఉండటంతో మరియు రాష్ట్రాలలో బర్డ్ ఫ్లూ తో ప్రజలు భయందోళనలు చెందుతున్న సమయంలోగ్రామాలలో ఈగలు ఎక్కువ అయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అందుకు మండల అభివృద్ధి అధికారి శ్రీధర్ కొళఫరాలు యజమానులకు ఈగాలి. నియంత్రించ దానికి చర్యలు తీస్కుకోవాలని ప్రజలకు ఇబ్బందులు కలిగితే కోళ్లఫరాల పై చర్యలు తీసుకొంటామని ముదు రోజులలో వాటిని లేకుండా చేయాలని లేనిచ చట్టపర మైనా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్య క్రమంలో సచివాలయ సిబ్బంది గణేష్ మరియుకోళ్ల. ఫారం సిబ్బంది పాల్గొన్నారు.

ప్రశాంతంగా సబ్సిడీ రుణాల ఇంటర్వ్యూలు

విశాలాంధ్ర-నందలూరు : మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జరిగిన సబ్సిడీ రుణాల ఇంటర్వ్యూలు ప్రశాంతంగా జరిగినట్లు ఎంపీడీవో రాధాకృష్ణంరాజు తెలిపారు. ఆయన మాట్లాడుతూ 54 యూనిట్లకు గాను మండలం నుండి 422 మంది దరఖాస్తు చేసుకోవడం జరిగిందని అన్నారు. అందులో 379 మంది ఇంటర్వ్యూ లకు హాజరయ్యారని తెలిపా రు. యూని యన్ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్, కెనరా బ్యాంక్ మేనేజర్లు ఇంటర్వ్యూల లో పాల్గొనడం జరిగిందని అన్నారు. ఇంటర్వ్యూల కు పెద్ద సంఖ్యలో ప్రజలు రావడంతో స్థానిక పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

బొలేరో క్యాంపర్ ఢీ కొని 12పొట్టేళ్లు మృతి

విశాలాంధ్ర-కొండాపురం: మండలంలోని గండ్లూరు గ్రామ రామాలయం సమీపంలో మంగళవారం మధ్యాహ్నం బొలేరో క్యాంపర్ వాహనం ఢీకొనడంతో చౌటిపల్లి గ్రామానికి చెందిన సూర సుబ్బారెడ్డికి చెందిన 12పొట్టేళ్లు మృతి చెందాయి. వాటి విలువ సుమారు 2లక్షల రూపాయలు ఉంటుందని దీనితో బాధితుడు లబోదిబోమంటున్నాడు.

కోదండ రామాలయ హుండీ ఆదాయం 8 లక్షలు

విశాలాంధ్ర - ఒంటిమిట్ట : రెండో అయోధ్యగా విరాజిల్లుతున్న ఒంటిమిట్ట కోదండ రామాలయం ఉండి లెక్కింపును మంగళవారం లెక్కించినట్లు తెలిపారు 8 -620 లక్షల రూపాయలు భక్తులు కానుక రూపంలో హుండీలో వేసినట్లు అధికారులు వివరించారు 30 రోజులు గాను ఉండి ఆదాయం వచ్చినట్లు పేర్కొన్నారు 8 లక్షల రూపాయలను బ్యాంకులో డిపాజిట్ చేసినట్టు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో టిటిడి అధికారులు విజిలెన్స్ అధికారులు పాల్గొన్నారు.

రెండు స్కూటర్లు ఢీకొని ముగ్గురికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-రామాపురం :కర్నూలు - చిత్తూరు 40వ జాతీయ రహదారిలోని రామాపురం మండలం బండపల్లి పంచాయతీ జగనన్న కాలనీ సమీపంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు స్కూటర్లు ఢీకొని వెంకట సుబ్బరాయుడు బండి వెంకట సుబ్బరాయుడు శ్రీనివాసులకు తీవ్ర గాయాలైనట్లు ఎస్సై వెంకట సుధాకర్ రెడ్డి తెలిపారు. పోలీసులు కథల మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. రామాపురం మండలం ఓబుల్ రెడ్డి గారి పల్లెకు చెందిన వెంకట సుబ్బరాయుడు. బండి వెంకట సుబ్బరాయుడు. శ్రీనివాసులు. వీరు కూలి పని కోసం జగనన్న కాలనీకి స్కూటర్లో వెళుతుండగా మార్గమధ్యంలో బండపల్లి పంచాయతీలోని జగనన్న కాలనీ సమీపానికి రాగానే వెనుక వైపు నుంచి కడప వైపు నుంచి రాయచోటి వైపు వెళుతున్న కడపకు చెందిన మౌలాలి స్కూటర్ రాయచోటికి వస్తుండగా మార్గ మధ్యకు రాగానే ముందు వెళ్తున్న స్కూటర్ను ఢీకొన్నది. ఈ సంఘటనలో ముందు వెళ్తున్న వారికి తీవ్ర గాయాలయ్యాయి. సంఘటన స్థలానికి రామాపురం పోలీస్ చేరుకొని. గాయపడిన వారిని ప్రథమ చికిత్స కోసం రాయచోటి ఆసుపత్రికి 108 ద్వారా తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకట సుధాకర్ రెడ్డి తెలిపారు.

పదో తరగతిలో వందశాతం ఫలితాలు సాధించాలి

విశాలాంధ్ర -రామాపురం : సాంఘిక సంక్షేమ హాస్టల్ లో10వ తరగతిలో100శాతం ఫలితాలు సాధించాలని ఏఎస్ డబ్ల్యు ఓ శ్రీనివాసమూర్తి అన్నారు. మండలంలోని నీలకంఠరావుపేట సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహన్ని మంగళవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్ పరిసరాలను భోజనశాలను వంటగది పిల్లల డార్మెంట్ రూములను మెనూ బోర్డులను పరిశీలించారు. ఈ ఏడాది ఎంతమంది అమ్మాయిలు పదో తరగతి పరీక్షలకు ప్రిపేర్ అవుతున్నారు వార్డెన్ అనుపమను అడిగి తెలుసుకున్నారు. 100శాతం రిజల్ట్ రావాలని అన్నారు. అందుకు అనుగుణంగా పిల్లలకు స్టడీ అవర్స్ ఏర్పాటు చేయాలని వార్డెన్ సూచించారు. అనంతరం పిల్లలతో భోజనాలు ఎలా ఉన్నాయి వసతులు ఎలా ఉన్నాయి. స్టడీ అవర్స్ చక్కగా చెబుతున్నారు. లేదా అడిగి తెలుసుకున్నారు వార్డెన్ హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ సంక్రమిక అసాంక్రమిక వ్యాధులపై సర్వే:డిఎంహెచ్ఓ

విశాలాంధ్ర-చింతకొమ్మదిన్నె : మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జరుగుతున్న జాతీయ సాంక్రమిక అసాంక్రమిక వ్యాధుల సర్వే 3.0 పరిశీలన పర్యవేక్షణలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టరు నాగరాజు, రాష్ట్రీయ బాల ఆరోగ్య కార్యక్రమం కోర్డినేటర్ డాక్టరు రమేష్‌తో కలసి మండలంలోని జె.నారాయణపురం సి.కే. దిన్నె గ్రామంలోని ఎన్.టి.ఆర్ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా డాక్టరు నాగరాజు ప్రజలతో మాట్లాడుతూ సాంక్రమిక అసాంక్రమిక వ్యాధుల బారిన పడటానికి అవకాశం గల వ్యక్తులను గుర్తించడానికి ప్రాథమిక పరీక్షలు జరిపి అనుమానితులను నిపుణులైన వైద్యుల వద్దకు వ్యాధి నిర్ధారణ కొరకు సిఫారసు చేయడం జరుగుతున్నదన్నారు. సాంక్రమిక అసాంక్రమిక వ్యాధులను సత్వరమే గుర్తించడానికి ఈ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా చేపట్టడం జరిగిందని కనుక ప్రజలు ముందుకువచ్చి ఈ పరీక్షలు చేయించుకుని వైద్య ఆరోగ్య ఉద్యోగులకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోనని దాదాపు 17 మంది చింతకొమ్మదిన్నె మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందికి షోకాజ్ నోటీస్ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం నుండి పర్యవేక్షకుడు రాఘవ, రాము, స్థానిక వైద్యాధికారి డాక్టరు రాఘవేంద్ర పాల్గొన్నారు.

అర్హత గల అందరికి రుణాలు అందించాలి

మాజీ ఎమ్మెల్యే రాచమల్లు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని అర్హత గల వారందరికి బీసీ రుణాలు అందించాలని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు ప్రసాద్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం తన స్వగృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాచమల్లు ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తెల్లరేషన్ కార్డుదారులకు బీసీ రుణాలు అందజేసి వారిని ఆర్థికంగా బలోపేతం చేయడానికి రుణాలు మంజూరు చేయడం కొంతమంది దళారులు బీసీ రుణాలను అనర్హులకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో 3లక్షల మంది జనాభా ఉండగా 3వేల మంది రుణాల కోసం దరఖాస్తు చేసుకోగా కేవలం 3వందల మందికి మాత్రమే రుణాలు అందించడం శోచనీయం అన్నారు. స్థానికంగా ఉండబడిన కౌన్సిలర్లు, నాయకులు సూచించిన వారికే ఎమ్మెల్యే ఆదేశాల మేరకు రుణాలను అందించి ప్రభుత్వం ద్వారా వచ్చే సబ్సిడీని 50శాతం దళారులు తీసుకునే ప్రయత్నం చేయడం జరుగుతుందన్నారు. దీనిమూలంగా అర్హత గల వారికి బీసీ రుణాలు సైతం అందని ద్రాక్షలా తయారు అయ్యే ప్రమాదం ఉందన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంగా ఉండగా ప్రొద్దుటూరు నియోజకవర్గంలో 2లక్షల 72కోట్లు ప్రజలకు నేరుగా వారి అకౌంటులో జమ చేసిందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం కేవలం మూడు వందల మందికి అదికూడ తెలుగుదేశం పార్టీ జెండా మోసిన వారికి, మద్దతు దారులకు రుణాలు అందించడం ప్రొద్దుటూరు ప్రజలు గ్రహించాలన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అర్హత గల వారికే ప్రాధాన్యతను ఇచ్చి అందరికి రుణాలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ లక్ష్మిదేవి నాగరాజు, ఎంపీపీ శేఖర్ యాదవ్, కౌన్సిలర్లు గరిశపాటి లక్ష్మిదేవి, గుర్రం లావణ్య, ముని వంశీధర్ రెడ్డి, భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

రబీ సీజన్‌లో సాగుచేసిన

పంటలకు ఈకేవైసీ చేయించాలి

విశాలాంధ్ర- సిద్ధవటం : రబి సీజన్లో సాగుచేసిన పంటలకు తప్పనిసరిగా ఈ కేవైసి చేయించాలని వ్యవసాయ అధికారి రమేష్ రెడ్డి తెలియజేశారు. సిద్ధవటం మండలం, మాచుపల్లి గ్రామములో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బద్వేల్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు నాగరాజు, మండల వ్యవసాయ అధికారి కే రమేష్ రెడ్డి, మాచుపల్లి రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయకులు టీ.లక్ష్మీదేవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏవో రమేష్ రెడ్డి మంగళవారం మాట్లాడుతూ పొలం పిలుస్తోంది కార్యక్రమం ను ప్రతి మంగళ, బుధవారం లలో నిర్వహిస్తారని రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ప్రస్తుత రబీ సీజన్ లో సాగు చేసిన అన్ని రకాల పంటల ను ఈ పంట కింద నమోదు చేసి ఈ కైవై సి ప్రక్రియ ను కూడ పూర్తి చేయాలి.అలాగే సొంత భూమి కలిగి ఉన్న, డి కేటీ భూముల రైతు కూడా 11 అంకెల రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య తప్పని సరిగా పొందాలి.దీనికి గాను ఆధార్ కార్డు, ఆధార్ తో లింక్ కలిగిన మొబైల్ నెంబర్, పట్టా దార్ పాస్ బుక్‌తో రైతు సేవా కేంద్రం లో సంప్రదించాలి.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు,పథకాలు ప్రయోజనాలు పొందడానికి ఇది చాలా అవసరం ఉంటుందన్నారు. అనంతరం టక్కోలు గ్రామంలో పలు పంటల మోడల్ ను పరిశీలించి సాగు చేసిన మహిళా రైతు బి.భాగ్య లక్ష్మిని అభినందించారు.

బాలల చట్టాలపై అవగాహన



విశాలాంధ్ర-చింతకొమ్మదిన్నె : మహిళా పోలీస్ స్టేషన్ కడప యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ ఇన్‌స్పెక్టర్ ఐదురు భాష ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల చింతకొమ్మదిన్నెలో మహిళా శిశు సంక్షేమ శాఖలోని జిల్లా బాలల పరిరక్షణ విభాగం వారితో కలిసి విద్యార్థులకి యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ బాలలకు సంబంధించిన చట్టాలపైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ ఐదురుబాషా మాట్లాడుతూ పిల్లలు సమాజం పట్ల సమాజంలో జరుగుతున్న విషయాల పైన అవగాహన కలిగి ఉండాలని అదేవిధంగా మంచి చెడుల గురించి తెలుసుకోవాలని పిల్లలు అందరూ మంచి స్పర్శ చెడు స్పర్శ పట్ల అవగాహన కలిగితే తమకు తాము రక్షించుకోగలరన్నారు. సీకేదిన్నె ఎంఈవో రమాదేవి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో కౌమార దశలో ఉన్నటు వంటి పిల్లలు ఆకర్షితులు అవుతూ ఉంటారు కాబట్టి జాగ్రత్తగా నడుచుకోవడంతో పాటు సత్ప్రవర్తనతో మెలగాలని తెలియజేశారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్స్ జి.మహేష్ మాట్లాడుతూ 18ఏళ్లలోపు పిల్లలకు ప్రత్యేకంగా బాలల న్యాయ చట్టం ఉందని మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా 18ఏళ్ల లోపు పిల్లలందరూ ఈ చట్టం పరిధిలోకి వస్తారని, పిల్లలు తమ సమస్యలను చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్1098 కి ఫోన్ చేసి సహాయం పొందవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి ఉపాధ్యాయులు, పోలీస్ కానిస్టేబుల్ జి.రాజేష్ పాల్గొన్నారు.

వైభవంగా సీతారాముల స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మండలంలోని పలుగురాళ్ల పల్లె పంచాయతీలో ఉన్న ఎర్రంపల్లి గ్రామంలో నూతనంగా గుడి ప్రతిష్ట కార్యక్రమం చేపట్టారు. అందులో భాగంగానే నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమానికి గ్రామస్తుల ఆహ్వానం మేరకు మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ హాజరయ్యారు. వేద పండితుల మధ్య అంగరంగ వైభవంగా ప్రత్యేకంగా పూజలు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పుట్టా చేతులు మీదుగా చేయించారు. సీతారాములకు లక్ష్మణ్ హనుమంత్ రామచంద్ర స్వాముల సీతమ్మ బొడ్డు రాయి ఈశాన్యం ఆగ్నేయం నైరుతి వాయువ్య మూల రాళ్లను దేవతల, ధ్వజశిఖర కలిశ కుంభాభిషేకం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి భక్తులు వివిధ ప్రాంతాల నుండి భారీగా తరలివచ్చారు. ఈనెల 17 నుండి 19 వరకు జరిగిన విగ్రహ ప్రతిష్ట మహోత్సవాల్లో ప్రతిరోజు వివిధ కార్యక్రమాలను ప్రత్యేక పూజలు అభిషేకాలు చేపట్టారు. అందులో భాగంగానే ప్రత్యేకంగా అన్నదాన కార్యక్రమాలు భజన కార్యక్రమాలతో పాటు 19వ తేదీన ఉదయం 10 గంటలకు సీతారాముల స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు శ్రీనివాసులరెడ్డి, నాగరాజ్ శర్మ, ఎల్ ఎస్ పి ఆయకట్టు ఛైర్మన్, లగసాని వీరయ్య యాదవ్, మీసాలదగ్గిరెడ్డి బాల దుగ్గిరెడ్డి రమణారెడ్డి, టీడీపీ యువ నాయకులు గంగరాజు, పూజ, శివయ్య యాదవ్, సుధాకర్ యాదవ్, నాగ యాదవ్, ఓబులేసు, దాసు, ఎర్రంపల్లి రవి, పలువురు టిడిపి కార్యకర్తలు అభిమానులు ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి నుండి గల్ఫ్ దేశాలకు విమాన సౌకర్యం కల్పించాలి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : రేణిగుంట విమానాశ్రయం నుంచి గల్ఫ్ దేశాలకు విమాన సౌకర్యం కల్పించాలని కడప కుడ డెవలప్మెంట్ అథారిటీ చైర్మెన్ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానం దరెడ్డి కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడుకు వినతిపత్రం సమర్పించారు. మంగళవారం విజయవాడలో రాష్ట్ర వ్యవసాయం, సహకార, మార్కెటింగ్, మత్స్య శాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు ను, కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు ను కలిసి పూలబొకే అందజేసి హృదయ పూర్వక అభినందనలు తెలియజేశారు. గల్ఫ్ దేశాలకు విమాన సౌకర్యం లేక చాలా మంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రు. సుదూర ప్రాంతాలైన మదరాసు, బెంగుళూరు, హైదరాబాద్ విమానాశ్రయాలకు వెళ్లి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రేణిగుంట విమానాశ్రయం నుంచి గల్ఫ్ దేశాలకు విమాన సౌకర్యం కల్పించడం వలన కేంద్ర ప్రభుత్వానికి ఆదాయం కూడ పెరుగుతుందన్నారు. సుదూర ప్రాంతాలకు వెళ్లే సమయంలో రోడ్డు ప్రమాదాలు జరిగి అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ఈ సమస్యలన్ని దృష్టిలో ఉంచుకుని రేణిగుంట విమానాశ్రయం నుంచి గల్ఫ్ దేశాలకు విమాన సౌకర్యం కల్పించి ఆదుకోవాలని కోరారు. సానుకూలంగా స్పందించిన కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు తప్పనిసరిగా రేణిగుంట విమానాశ్రయం నుంచి గల్ఫ్ దేశాలకు విమాన సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారని ముక్కా రూపానందరెడ్డి పాత్రికేయులకు తెలిపారు.

మిషన్ వాత్సల్యను

కట్టుదిట్టంగా అమలు చేయాలి

:కలెక్టర్ శ్రీధర్ చామకూరి

విశాలాంధ్ర-రాయచోటి: మిషన్ వాత్సల్య కార్యక్రమాన్ని, పిల్లల సంక్షేమ సంక్షేమమే ధ్యేయంగా కట్టుదిట్టంగా అమలు చేయాలని, అన్నమ య్య జిల్లాలో బాల్యవివాహాలను రూపుమాపాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన, మిషన్ వాత్సల్య కార్యక్రమం పై జిల్లా స్థాయి బాలల సంక్షేమం మరియు పరిరక్షణ కమిటీ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారి రమాదేవి ఈ సమావేశాన్ని ప్రారంభిస్తూ మిషన్ వాత్సల్య కార్యక్రమంలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు జిల్లాలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి శిశు సంక్షేమం, పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేసుకున్నామన్నా రు. అలాగే గ్రామ, వార్డు స్థాయిలలో సర్పంచ్ అధ్యక్షతన పోలీస్, రెవెన్యూ, తదితర శాఖల అధికారులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసుకున్నామన్నారు. ఈ కమిటీ జిల్లా స్థాయి, గ్రామ స్థాయిలలో తప్పిపోయిన బాలలు పాఠశాల మానేసిన పిల్లలు, అక్రమ రవాణా బాధితులు, వలస వచ్చిన పిల్లలు, అనాథ పిల్లలు, తదితర పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించి వారి శ్రేయస్సు కోసం తగు చర్యలు తీసుకుంటుందని వివరించారు.

1098 ద్వారా బాల్య వివాహాలపై వచ్చే ఫోన్ కాల్స్ ను అప్రమత్తతతో తగిన చర్యలు తీసుకోవాల న్నారు. ఈ సమావేశంలో రాజంపేట అడిషనల్ ఎస్పీ మనో జ్ రామనాథ్ హెగ్డే, జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారి రమాదేవి, రాయచోటి మున్సిపల్ కమిషనర్ వాసు, మదనపల్లె బి.కొత్తకోట మున్సిపల్ కమిషనర్లు, జి ఎస్ డబ్ల్యూ ఎస్, విద్య, వైద్య, సాంఘిక సంక్షేమ, వెనుకబడిన తరగతుల శాఖ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ముగిసిన సబ్సిడీ రుణ మేళ

విశాలాంధ్ర -ముద్దనూరు : మండల కేంద్రములో మంగళవారం సబ్సిడీ లోన్స్ ఇంటర్వ్యూస్ ముగిసాయి. మండలానికి కేటాయించిన 32 సబ్సిడీ యూనిట్లకు గాను 315 మంది దరఖాస్తు చేసుకోగా 235 మంది ఈ ఇంటర్వ్యూ లకు హాజరైనారు. బీసీ కార్పొరేషన్, ఈబిసి, రెడ్డి, ఆర్యవైశ్య, కాపు కార్పొరేషన్ల సబ్సిడీ రుణాలకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగింది. ముద్దనూరు మండలంలోని ఎస్బిఐ, ఏపీజీబీ, యుబిఐ, కెనరా బ్యాంకు ఎర్రగుంట్ల మండలంలోని చిలంకూరు ఏపీజీబీ, కెనరా బ్యాంకు మరియు కొండాపురం ఏపీజీబీ బ్యాంకుల మేనేజర్లు 7 మంది మరియు వారి ప్రతినిధులు హాజరై దరఖాస్తులను పరిశీలించి సదరు దరఖాస్తుదారులను ఇంటర్వ్యూ చేయడం జరిగింది. అన్ని గ్రామ సచివాలయాల వెల్ఫేర్ అసిస్టెంట్లు ప్రాథమిక పరిశీలన చేసిన అనంతరం ఈ ఇంటర్వ్యూలు ప్రారంభమైనవి. ఈ కార్యక్రమంలో కార్యాలయ పరిపాలన అధికారి పరిపూర్ణ అరుంధతి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

సాగు, తాగునీరుకై...

ప్రాంతీయ మహాసభలను జయప్రదం చేయండి

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి. ఈశ్వరయ్య

విశాలాంధ్ర-రాయచోటి: ఈనెల 22 నుంచి 24 వరకు కడపలో జరుగు ప్రాజెక్టుల ప్రాంతీయ మహాసభ జయప్రదం చేయాలని మంగళవారం స్థానిక ఎన్జీయు కార్యాలయంలో జరిగిన సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి .ఈశ్వరయ్య పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ఎస్టీయు కార్యాలయంలో సీపీఐ జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ అంతఃరాష్ట్ర నీటి వివాదాల చట్టం 1956 ప్రకారం ఏర్పాటయిన బచావత్ ట్రిబ్యునల్ కృష్ణానీటిలో 75శాతం నీటి లభ్యత ఆధారంగా మొత్తం 2130 టియంసిలుగా లెక్కగట్టి మహారాష్ట్రకు 585 టియంసిలు, కర్ణాటకకు 734 టియంసిలు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్కు ప్రాజెక్టుల వారిగా కేటాయించిన 811 టియంసిలలో రాష్ట్ర విభజనానంతరం తెలంగాణకు 260.43 టియంసిలు, కోస్తాంధ్రకు 366.87 టియంసిలు, రాయలసీమకు 133.77 టియంసిలలో (కె.సి కెనాల్కు 39.9 టియంసిలు, తుంగభద్ర లోలెవెల్ కెనాలు 29.5 టియంసిలు, తుంగభద్ర హై లెవెల్ కెనాల్ కు 32.5 టియంసిలు, భైరవాని తిప్ప 4.9 టియంసిలు, గాజుల దిన్నె 2.0 టియంసిలు, మైనర్ ఇరిగేషన్కు 13.9 టియంసిలు మొత్తం 122.7 టియంసిలు కేటాయించగా, కె.సి కెనాల్ ఆధునీకరణ ద్వారా 11 టియంసిలు, పునరుత్పత్తి ద్వారా 8 టియంసిలు కలిపి మొత్తం 19 టియంసిలు శ్రీశైలం కుడి కాల్వ (ఎస్.ఆర్.బి.సి)కి కేటాయించింది. తుంగభద్ర నుండి కె.సి కెనాల్కు రావాల్సిన 10 టియంసిలు పెన్నా అహోబిళం (పి.ఎ.బి.ఆర్) కు కేటాయించి అందుకు బదులుగా శ్రీశైలం నుండి 10 టియంసిలు పోతిరెడ్డిపాడు ద్వారా చివరి ఆయకట్టుకు అందించాలని రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించి సర్దుబాటు చేసింది. చెన్నై త్రాగునీటి వాటా క్రింద ఉమ్మడి రాష్ట్ర వాటాగా 5 టియంసిలు కేటాయించింది. నిర్మాణంలో ఉన్న గాలేరు- నగరి, హంద్రీనీవా, తెలుగుగంగ, వెలిగొండ ప్రాజెక్టులను విస్మరించి, మిగులు జలాలను వాడుకునే వెసులుబాటును దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్కు కల్పించింది. ఒక వైపు కర్ణాటక, తెలంగాణా రాష్ట్రాలు ఎగువన అనుమతుల్లేని అక్రమ ఎత్తిపోతల పథకాలతో నీటిని తోడేస్తూ తమకు కేటాయించిన నీటిని పూర్తిగా వాడుకున్న తరువాతే దిగువకు విడుదల చేసేందుకు అనుమతిం చాలని డిమాండ్ చేస్తున్నాయి. పోలవరం పూర్తిస్థాయిలో నిర్మించి కృష్ణాడెల్టాను స్థిరీకరించి తద్వారా శ్రీశైలం క్యారీఓవర్ నీళ్లను సీమ ప్రాజెక్టులకు సర్దుబాటు చేసే ఆలోచనలు కూడా ఆవిరి చేస్తూ పోలవరం సామర్థ్యం తగ్గించే కుట్ర జరుగుతున్నది. ఈ నేపధ్యంలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులు, పంట కాల్వల పూర్తికి నిధులు, నీటి కేటాయింపులు చేసి, నీటి వివాదాలకు శాశ్వత పరిష్కారం ద్వారా ప్రతి గ్రామానికి త్రాగునీరు, ప్రతి ఎకరాకు సాగునీరు సాధనకోసం భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ ప్రకటించేందుకు 2025 ఫిబ్రవరి 22 నుండి 24 వరకు కడపలో జరుగు రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం జిల్లాల ప్రాజెక్టుల ప్రాంతీయ మహాసభకు ఏఐకెఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి రావుల వెంకయ్య, నీటిపారుదలరంగ నిపుణులు టి లక్ష్మీనారాయణ, బొజ్జ దశరథరామిరెడ్డి, ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె వి వి ప్రసాద్ తదితరులు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్ నర్సింహులు, జిల్లా సహాయ కార్యదర్శి మహేష్, కార్యవర్గ సభ్యులు సాంబశివ, శ్రీనివాసులు, కృష్ణప్ప, మనోహర్ రెడ్డి, మురళి, సుమిత్రమ్మ, విశ్వనాథ్ నాయక్, సుదీర్ కుమార్, వెంకటేష్, జ్యోతి చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సహకారంతో మున్సిపల్ అభివృద్ధి సాధ్యం: కమిషనరు

విశాలాంధ్ర-పులివెందుల: ప్రజల సహకారంలో పులివెందుల మున్సిపాలిటీ అభివృద్ధి సాధ్యమని మున్సిపల్ కమిషనర్ రాముడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటు పన్నుల రూపంలోనూ ఇటు రూముల బాడుగ విషయంలో అందరూ సహకరించాలన్నారు. ప్రభుత్వ నిధులతో పాటు అందరి సహకారం ఉంటే పులివెందులను ఆదర్శంగా తీర్చిదిద్దుకోవచ్చన్నారు. పులివెందుల మున్సిపాలిటీకి సంబంధించిన షాపింగ్ కాంప్లెక్స్ రూములు, మటన్ మార్కెట్ కు సంబంధించిన రూములు గత కొంత కాలం నుంచి ప్రజల నుంచి ఈ రూములకు సహకారం లేకపోవడంతో ఎన్నోమార్లు మున్సిపాలిటీ వారు వేలంపాట నిర్వహించారన్నారు. మున్సిపాలిటీ రూములో సంబంధించి వేలంపాటలు నిర్వహిస్తే మంచి ఆదాయం వస్తుందని మున్సిపల్ అభివృద్ధికి తోడ్పాటు జరిగినట్లు ఉంటుందని కమిషనర్ చెప్పారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి కాంప్లెక్స్ ఏ బి బ్లాకులు, వైయస్ జయమ్మ కాంప్లెక్స్ బ్లాకులు తదితర రూముల సంబంధించిన వేలం పాటలు ఈనెల 25వ తేదీన వేలంపాట నిర్వహించనున్నామన్నారు. వేలం పాటలో పాల్గొనే వారు మున్సిపల్ కార్యాలయంలో వంద రూపాయలు చెల్లించి రసీదు పొంది వేలంలో పాల్గొనవచ్చని, అందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు.

ఎన్ఎస్ఐసి ఫైనల్స్‌కి గొబ్బిళ్ళ అక్షర స్కూల్ విద్యార్థినులు

విశాలాంధ్ర-నందలూరు : జాతీయ స్థాయిలో ప్రతి ఏటా జరిగే ప్రతిష్టాత్మక నేషనల్ స్టూడెంట్ ఇన్నోవేషన్ ఛాలెంజ్ (ఎన్ఎస్ఐసి) 2025, సీజన్-8 కాంపిటీషన్ లో వరుసగా రెండో సారి ఫైనల్స్ కి సెలెక్ట్ అయ్యి ఫిబ్రవరి 20వ తేదీన బెంగళూరులో జరగనున్న ప్రతిష్టాత్మక చివరి దశకు మండలం లోని గొబ్బిళ్ళ అక్షర స్కూల్ విద్యార్థినులు ఎన్. లక్ష్మీ చైతన్య, ఎస్.జైనాబ్ లు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్ గొబ్బిళ్ళ త్రినాథ్, కరెస్పాండెంట్ గొబ్బిళ్ళ శ్రీనాథ్ లు మాట్లాడుతూ గత సంవత్సరం 2023-24 బెంగుళూరులో జరిగిన ఫైనల్ కాంపిటీషన్ లో పాల్గొని గోల్డ్ మెడల్ పొంది మొదటి ర్యాంక్ ని సాధించారని తెలియ జేసారు. దీనికి కృషి చేసిన విద్యార్థుల మెంటర్ వరప్రసాద్ ను యాజమాన్యం అభినందించారు.గత సంవత్సరం లాగా ఈ సారి కూడా తమ విద్యార్థినులు ఎన్ఎస్ఐసి పేస్ 2లో అద్భుతమైన ప్రతిభను కనబరిచి జడ్జీలను అబ్బురపరిచి ఫైనల్ కు చేరుకున్నారని తెలియజేసారు. ఇదిమండలం లోని ప్రతీ ఒక్కరు గర్వించ దగ్గ విషయమని తెలిపారు. విద్యార్థులలోని ప్రతిభని గుర్తించి సరైన ఆదునిక పద్దతులలో నైపుణ్యాలను జోడిస్తే గ్రామ స్థాయి పిల్లలు కూడా జాతీయ స్థాయిలో ఎన్నో అద్భుతాలను సాధించగలరు అని తెలిపారు.

రూ. 5.51 లక్షలు పలికిన నిత్యపూజాస్వామి తలనీలాలు వేలంపాట

విశాలాంధ్ర-సిద్దవటం : శ్రీ నిత్యపూజ స్వామికి భక్తులు సమర్పించుకునే తలనీలాల వేలంపాటను అద్దంకి గ్రామ నివాసి మహేంద్ర రూ.5.51 లక్షలకు దక్కించుకున్నారని ఆలయ ఈవో మోహన్ రెడ్డి తెలిపారు. మండలకేంద్రమైన సిద్దవటంలోని శ్రీ రంగనాయక స్వామి ఆలయంలో మంగళవారం దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో తలనీలాల బహిరంగ వేలం పాటను నిర్వహించారు. ఈ సందర్భంగా వేలం పాటలో 15 మంది పాటదారులు ఒక్కొక్కరు రూ. లక్ష రూపాయలు ధారావత్తు చెల్లించి వేలం పాటలో పాల్గొన్నారు. గత ఏడాది తలనీలాలు రూ. 5.85 లక్షలు పలకగా ఈ ఏడాది రూ. 34 వేలు తగ్గింది. ఈ కార్యక్రమంలో రాజంపేట దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ శివయ్య, ఆలయ ఛైర్మన్, సిబ్బంది చంద్ర, వంతాటిపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

స్మశాన వాటికకు స్థలం కేటాయింపు: కలెక్టర్

విశాలాంధ్ర -టి.సుండుపల్లె: మండల కేంద్రానికి సమీపంలోని కంచిపాటివాండ్లపల్లె తూర్పు భాగంలో సుండుపల్లె-3 పరిధిలో యర్రగుట్ట ప్రాంతంలో స్మశాన వాటిక ఏర్పాటు నిమిత్తం క్షేత్రస్థాయిలో అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి తహసిల్దార్ దైవాధీనం, రెవెన్యూ అధికారులతో కలిసి స్థలాన్ని పరిశీలించారు. స్మశాన వాటికకు భూమి కేటాయించాలని గ్రామస్తులు కోరుతున్నట్లు తాసిల్దార్ కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. ఇందుకు అక్కడ 1.18 ఎకరాల భూమి అందుబాటులో ఉన్నట్లు తాసిల్దార్ వివరించారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ... గ్రామస్తుల సౌకర్యార్థం అదే ప్రాంతంలో స్మశాన వాటిక నిమిత్తం భూమి కేటాయింపునకు ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. అలాగే ఆ ప్రాంతంలో మట్టి అక్రమంగా తరలిస్తున్నట్టు దృష్టికి వచ్చిందని.. అలాంటి వారిపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలని కూడా తాసిల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ, మండల సర్వేయర్, విఆర్ఓ, విఆర్ఏ లు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రామాయణం భారతీయ సంస్కృతికి నిదర్శనం

విశాలాంధ్ర-కడప వైవీయూ : రాముని గుడి లేని ఊరు లేదని, ఇదే భారతదేశ సంస్కృతికి నిదర్శనమని యోగివేమన విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జ్ వైస్‌ఛాన్సలర్ ఆచార్య కె.కృష్ణారెడ్డి అన్నారు. యోగివేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో 'తెలుగులో రామాయణాలు - సామాజిక దృక్పథం' అనే అంశంపై జరుగుతున్న రెండు రోజుల అంతర్జాతీయ సదస్సులో భాగంగా మంగళవారం ఉదయం ప్రారంభ సమావేశాన్ని నిర్వహించారు. ప్రారంభంలో ఒంటి మిట్ట కోదండరామాలయం ప్రధానార్చకులు వీణా రాఘవా చార్యులు అతిథులతో కలిసి రాములవారి చిత్రపటానికి పూజ నిర్వహించి శుభప్రదంగా కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన యోగి వేమన విశ్వవిద్యా లయం ఇన్‌ఛార్జ్ వైస్‌ఛాన్సలర్ ఆచార్య కె. కృష్ణారెడ్డి మాట్లాడుతూ రామాయణంలోని ప్రతి పాత్ర నాటికీ, నేటికీ, రేపటికీ సందేశాన్నిచ్చేదే అన్నారు. పితృవాక్య పరిపాలన దక్షునిగా, ఏకపత్నీవ్రతునిగా ఇలా చెపుతూపోతే అనేక సుగుణాలు రాముని పాత్రలో ఇమిడి ఉన్నాయన్నారు. రామాయణాన్ని ఆదర్శంగా తీసుకొని నేటి సమాజం నేర్చుకోవాల్సింది ఎంతో ఉందన్నారు. సభాధ్యక్షులు, ప్రాచీన విశిష్ట అధ్యయన కేంద్రం సంచాలకులు ఆచార్య మాడభూషి సంపత్ కుమార్, సదస్సు సమన్వయకర్త, సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య జి.పార్వతి, కీలకోపన్యాస కులు, ఆంధ్ర విశ్వవిద్యాలయం తెలుగుశాఖ పూర్వాధ్యక్షులు ఆచార్య కె.మలయవాసిని, విశిష్ట అతిథి, కృష్ణాజిల్లా రచయితల సంఘం కార్యదర్శి డా. జి.వి.పూర్ణ చంద్, గౌరవ అతిథి, స్వామి అనుపమానంద, ఆత్మీయ అతిథి, చిన్మయా మిషన్ సంచాలకులు స్వామి తురీయా నందులు మాట్లాడారు. అనంతరం జరిగిన సదస్సుల్లో దేశ విదేశాలకు సంబంధించిన ప్రతినిధులు, సాహితీవేత్తలు కార్యక్రమంలో పత్ర సమర్పణ చేశారు. విదేశాల ప్రతినిధులు, పత్ర సమర్పకులు అంతర్జాలం ద్వారా పాల్గొన్నారు. సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సహాయ పరిశోధకులు డా.భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి, డా.చింత ˆకుంట శివారెడ్డి సభను పర్యవేక్షించారు. కార్యక్రమంలో యోవేవి తెలుగుశాఖ అధ్యక్షురాలు ఆచార్య ఎం.ఎం. వినోదిని, అధ్యాపకులు ఆచార్య టి.రామప్రసాద రెడ్డి, ఆచార్య పి.రమాదేవి, ఆచార్య ఎన్.ఈశ్వరరెడ్డి, పరిశోధక విద్యార్థులు, తెలుగుశాఖ విద్యార్థులు, సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సిబ్బంది, డా.నరాల రామారెడ్డి, ఆచార్య పేట శ్రీనివాసుల రెడ్డి, ఆచార్య విజయలక్ష్మి, డా. గానుగపెంట హనుమంతరావు, పోచంరెడ్డి సుబ్బారెడ్డి, భూపతి రాయల్ తదితరులు పాల్గొన్నారు.

సూపర్‌సిక్స్ సూపర్‌ఫ్లాప్

థాలీ బచావోలో కాంగ్రెస్ నేతల వెల్లడి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం చెప్పిన హామీలన్నీ నెరవేర్చాలని ఆ దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేయకుండా ఇచ్చిన మాట ప్రకారం సూపర్‌సిక్స్ అమలు చేయకుండా సూపర్‌ఫ్లాప్ దిశగా ప్రజల ముందు దోషిగా నిలబడిందని పలువురు కాంగ్రెస్ నాయకులు వెల్లడించారు. తమ ఉద్యమాలతోనైనా కూటమి ప్రభుత్వం కళ్లు తెరిచి ప్రజలకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. మంగళవారం డీసీసీ అధ్యక్షురాలు విజయజ్యోతి ఆధ్వర్యంలో ప్రభుత్వం నీరుగారుస్తున్న సూపర్‌సిక్స్‌పై థాలీ బచావో కార్యక్రమం పేరిట జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ప్లేట్లు, స్పూన్లతో శబ్దాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి 8నెలలు పై చిలుకు అవుతున్నా ఇప్పటి వరకు సామాజిక పెన్షన్లు, ఉచిత గ్యాస్ తప్ప ఏ హామీలను అమలు చేయలేదని విమర్శించారు. బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ సూపర్‌సిక్స్ పథకాలేమయ్యాయన్నారు. సూపర్‌సిక్స్‌తో పాటు మరో 143 వాగ్దానాలు చేశారని వాటిలో ఏ ఒక్కటైనా నెరవేర్చారా అని ఆమె ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం మూలకు చేరిందని మహిళలకు ఇచ్చిన హామీలన్నింటినీ బుట్టదాఖలు చేశారని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత 1.30 లక్షల కోట్లు అప్పు చేశారని దాని గురించి ప్రశ్నించే నాయకుడే లేరన్నారు. జిల్లాలోని వైఎస్ఆర్ ఆర్కిటెక్ అండ్ ఫైనార్ట్స్ విశ్వవిద్యాలయాన్ని విజయవాడకు తరలించాలనే తలంపు పక్కన పెట్టాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి నమ్మిన ప్రజలను నట్టేట ముంచారని ఇలాగే కొనసాగితే ఉద్యమాలు తీవ్ర రూపం దాలుస్తాయని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు అప్జల్‌ఖాన్, కోఆర్డినేటర్లు బండి జకరయ్య, శివమోహన్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, ధృవకుమార్‌రెడ్డి, సిటీ ప్రధాన కార్యదర్శి అలీఖాన్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండి సుమంత్, పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కడప నగరంపై సమీక్ష : డీసీసీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు విజయజ్యోతి అధ్యక్షతన రాబోయే కడప కార్పొరేషన్ ఎన్నికలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు అప్జల్‌ఖాన్, సిటీ జనరల్ సెక్రెటరీ పటాన్ మహ్మద్‌అలీఖాన్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

పార్టీలో చేరిక: జమ్మలమడుగు అసెంబ్లీ సమన్వయకర్త శివమోహన్‌రెడ్డి అధ్యక్షతన ఎర్రగుంట్లకు చెందిన ఎం.శివకుమార్‌ను జిల్లా అధ్యక్షురాలు విజయజ్యోతి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శిగా సికిందర్

విశాలాంధ్ర - రాజంపేట: ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శిగా ఈ.సికిందర్ ను నియమిస్తూ ఏఐటీయూసీ జిల్లా సమితి ఏకగ్రీవంగా తీర్మానం చేసిందనీ మంగళవారం ఒక ప్రకటనలో నూతనంగా ఎన్నికైన సికిందర్ తెలిపారు. ఈ సందర్భంగా సికిందర్ మాట్లాడుతూ ఈనెల 16 మరియు 17వ తేదీలలో అన్నమయ్య జిల్లాలో నిర్వహించిన ఏఐటియుసి ప్రథమ మహాసభలలో తమ సేవలను గుర్తించి తనకు ఈ పదవిని కేటాయించడం జరిగిందని తెలిపారు. విద్యార్థి నాయకుడిగా విద్యార్థుల సమస్యలపై పోరాటాలు చేసి అనంతరం ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శిగా కార్మిక ఉద్యమాలలో అలుపెరగని పోరాటాలతో నియోజకవర్గ పట్టణ కార్యదర్శిగా ఎదిగి ప్రస్తుతం జిల్లా సహాయ కార్యదర్శిగా బాధ్యతలు తీసుకోవడం గర్వకారణంగా ఉందని అన్నారు. తాను చేసిన ఉద్యమాలు, పోరాటాలే తనకు ఈ గుర్తింపు తీసుకొచ్చిందని అన్నారు. జిల్లా సహాయ కార్యదర్శిగా ముమ్ముందు తాను కార్మిక, కర్షక, శ్రామిక జీవుల అభ్యున్నతి కోసం శక్తివంచన లేకుండా భారత కమ్యూనిస్టు పార్టీ ప్రముఖుల స్ఫూర్తితో పోరాడుతానని, శ్రమజీవులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలియజేశారు. తనకు ఈ అవకాశం కల్పించిన ఏఐటీయూసీ జిల్లా సమితికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

వైవీయూ ఉపకులపతిగా ఆచార్య ఫణీతి ప్రకాష్ బాబు

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతిగా ఆచార్య ఫణీతి ప్రకాష్ బాబు నియమితులయ్యారు. యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లోని స్కూల్ ఆఫ్ లైఫ్ సైన్సెస్ బయోటెక్నాలజీ అండ్ బయో ఇన్ఫర్మేటిక్స్ విభాగం సీనియర్ ప్రొఫెసర్ ప్రొఫెసర్ ఫణీతి ప్రకాష్ బాబును వైవీయూ వీసీగా నియమిస్తూ ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి జిఓఎంఎస్ నెంబర్ 6ను మంగళవారం విడుదల చేసింది. వైవియుకు నూతన ఉపకులపతి నియామకమైనట్లు సమాచారం అందగానే అధ్యాపకులు, స్కాలర్లు విద్యార్థులు, బోధనేతర సిబ్బంది స్వాగతం పలకనున్నారు. 2024 వ సంవత్సరం జులై 19వ తేదీన ఇన్చార్జి వైస్ ఛాన్సలర్‌గా విధుల్లో చేరిన ఆచార్య కె.కృష్ణారెడ్డి నూతన ఉపకులపతి ఆచార్య ఫణీతి ప్రకాష్ బాబుకు బాధ్యతలు అప్పగించనున్నారు.